రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 68 | శనివారం 5 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 68 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 5 SATURDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00

## ఏపీలో బర్డ్ ఫ్లూ ప్రభావం ఉందా ? తేల్చేసిన చంద్రబాబు..!




అమరావతి: ఏపీలో తాజాగా పల్నాడు జిల్లా నరసరావుపేటలో బర్డ్ ఫ్లూ వైరస్ సోకి ఓ చిన్నారి మృతి చెందిన నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ఇవాళ నరసరావుపేటలో ఐసీఎంఆర్ బృందం పర్యటించింది. బర్డ్ ఫ్లూతో చనిపోయిన చిన్నారి ఇంటిని సందర్శించింది. కుటుంబ సభ్యులు, స్థానికుల నుంచి వివరాలు సేకరించింది. అనంతరం సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసి బాలిక మరణానికి గల కారణాన్ని వివరించింది.నరసరావుపేటలో బర్డ్ ఫ్లూ వైరస్ లక్షణాలతో ఇటీవల బాలిక మృతి చెందిన ఘటనపై అధ్యయనం కోసం రాష్ట్రానికి వచ్చిన ఐసీఎంఆర్ ప్రతినిధుల బృందంతో సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. నరసరావుపేటలో పర్యటన అనంతరం తనను కలిసిన ఐసీఎంఆర్ బృందంతో బాలిక మృతికి గల కారణాలను చర్చించారు. బాలిక నుంచి సేకరించిన నమూనాలలో %స5చీ%1 లక్షణాలు బయటపడినప్పటికీ, ఇతర అనారోగ్య కారణాలు కూడా బాలిక మృతి చెందడానికి దారితీశాయని బృందం సభ్యులు చెప్పారు.ఉడికించని మాంసం తినడం, చిన్నారి కావడంతో వ్యాధి నిరోధకశక్తి లేకపోవడం, లెప్టోస్పిరోసిస్(ఎలుకల విసర్జన వల్ల వ్యాపించే వ్యాధి), అపరిశుభ్ర వాతావరణం కూడా మృతికి కారణాలుగా తమ అధ్యయనంలో తేలిందని ఐసీఎంఆర్ ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం ఆ పరిసర ప్రాంతంలో ఎలాంటి బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవని, 8 బృందాలతో సర్వే చేపట్టామని అధికారులు సీఎంకు వివరించారు.చిన్నారి కుటుంబ సభ్యులతో పాటు, బంధువులు, స్థానికుల నమూనాలు పరీక్షించామని, ఎవరికీ బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవని చెప్పారు. దీనిపై ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదని చెప్పారు. దీంతో భవిష్యత్‌లో ఇలాంటి కేసులు నమోదుకాకుండా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో యాంటీవైరల్ డ్రగ్స్ సిద్ధం చేశామని అధికారులు వెల్లడించారు.

## ఇళ్ల పట్టాల పంపిణీ తొలి అడుగు మాత్రమే

**మంగళగిరి,** ఇళ్ల పట్టాల పంపిణీ తొలి అడుగు మాత్రమే అని, అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేష్.. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం మంగళగిరి డాన్ బాస్కో ఉన్నత పాఠశాల పక్కన ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో నీరుకొండ గ్రామం, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన పేద కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలను మంత్రి లోకేష్ బట్టలు పెట్టి స్వయంగాఅందజేశారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న నీరుకొండకు చెందిన 99 మంది, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన 199 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఒక ఐడియా జీవితాన్నే మార్చేస్తుంది. 2019లో మంగళగిరిలో పోటీచేయాలనే ఐడియా వచ్చింది. నాకు పరిచయం లేని నియోజకవర్గం ఇది. 21 రోజుల ముందు నాకు టికెట్ ఇచ్చారు. నేనేంటో మీకు తెలియదు, మీ సమస్యలేంటో నాకు అర్థం కాలేదు. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయా. దాంతో కసి పెరిగింది. ఓడిపోయిన రెండో రోజు నుంచే కష్టపడి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని ఆనాడే నిశ్చయించుకున్నాను. ప్రతిపక్షంలో ఉన్న ఐదేళ్లు మీకోసమే అహర్నిశలు కష్టపడ్డా. 26 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ఎన్టీఆర్ సంజీవని పెట్టి ఉచితంగా వైద్యం అందించాం. ఇంట్లో పెళ్లి జరిగితే బట్టలు పెట్టాం. నీటి సమస్య ఉంటే వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు అందించాం. నైపుణ్య శిక్షణ అందించి యువతకు ఉద్యోగాలు కల్పించాం. సొంత నిధులతో మంగళగిరి ప్రీమియర్ లీగ్ ను ఏర్పాటుచేసి క్రికెట్ ను ప్రోత్సహించాం. వర్షాకాలంలో గ్రామాలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోతే గ్రావెల్ ను, డస్ట్ ను అందించాం.



**మంగళగిరి ప్రజలు చరిత్ర తిరగరాశారు:**
2024 ఎన్నికల సందర్భంగా రచ్చబండ నిర్వహించి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకున్నా. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఆనాడు ప్రజలు నన్ను కోరారు. మేం నివసిస్తున్న ఇళ్లకే పట్టాలు ఇవ్వాలని కోరారు. దూరంగా ఇస్తే పనులకు వెళ్లేందుకు ఇబ్బందులు పడతామని చెప్పారు. 53వేల మెజార్టీతో నన్ను గెలిపించాలని అప్పుడు కోరా. ఎన్నికల సమయంలో సర్వేలు చేస్తారు. ఆ సర్వేల్లో కుప్పం, మంగళగిరిని చూస్తే.. మన మెజార్టీ తక్కువగా కనపడేది. నేను చంద్రబాబు గారితో పోటీ పడేందుకు ప్రయత్నిస్తా. ఇంత చేసినా తక్కువ మెజార్టీ ఏంటని అనుకున్నాం. ఎన్నికల తర్వాత కుటుంబ సభ్యులం బయట దేశానికి వెళ్లాం. అప్పుడు కుప్పం కంటే ఒక్క ఓటైనా నాకు ఎక్కువగా వస్తుందని బాబుగారితో చెప్పా. కుర్రోళ్లు స్పీడ్ కాబట్టి.. అంత సీన్ లేదన్నారు. మంగళగిరి ప్రజలు చరిత్ర తిరగరాశారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మంగళగిరిలో నాకు భారీ మెజార్టీ కట్టబెట్టి శాసనసభకు పంపారు.

**ఇళ్ల పట్టాల పంపిణీ తొలి అడుగు మాత్రమే..**
అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం:పార్క్ లు, చెరువులు అభివృద్ధి చేస్తున్నాం. కల్యాణ మండపాలు కడుతున్నాం. డ్రైనేజీకి శాశ్వత పరిష్కారం కోసం భూగర్భ డ్రైనేజీ, నీరు, భూగర్భ గ్యాస్ అందిస్తాం. భూగర్భ కరెంట్ కూడా అందిస్తాం. మీరు పవిత్రమైన కార్యక్రమం కోసం వచ్చారు. దశాబ్దాలుగా అనేకమందికి శాశ్వత పట్టాల కోసం విజ్ఞాపనలు అందించారు. జిరాక్స్ ల కోసమే వేల రూపాయలు ఖర్చుపెట్టారు. ఎవరూ న్యాయం చేయలేదు. వేదికపై ఉన్న జనసేన, బీజేపీ, తెలుగుదేశం కలిసికట్టుగా మీ ఇంటికి వచ్చి కచ్చితమైన కొలతలు తీశారు. మీ వద్ద నుంచి టీ కూడా తాగకుండా పారదర్శకంగా పట్టాలు అందజేస్తున్నాం. 3వేల కుటుంబాలకు వెయ్యి కోట్ల రూపాయల విలువైన పట్టాలు ఎన్డీయే ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోంది. ఇది తొలి అడుగు మాత్రమే. చరిత్ర రాసేందుకు వచ్చా. మీ అందరి ఆశీస్సులతో అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం.

**స్వచ్ఛ భారత్ లో మంగళగిరిని నెం.1గా చేయడమే నా లక్ష్యం:** స్వచ్ఛ మంగళగిరి కోసం అధికారులు బాగా కష్టపడుతున్నారు. పూడిక, చెత్తను తొలగిస్తున్నారు. 30 రోజుల్లో వెయ్యిటన్నుల చెత్త బయటపడింది. స్వచ్ఛ భారత్ లో మంగళగిరిని నెం.1గా చేయడమే నా లక్ష్యం. అధికారులు, ప్రజాప్రతినిధులుగా మేము కష్టపడతాం. ప్రతిరోజు చెత్త ఎత్తే కార్యక్రమం తీసుకుంటాం. పారిశుద్ధ్య కార్మికులు బాగా కష్టపడుతున్నారు. దయచేసి తిరిగి చెత్తవేయవద్దని కోరుతున్నా. చెత్తను రోడ్లపై వేయకుండా డస్ట్ బిన్ లలో వేయాలని కోరుతున్నా. సంవత్సరం ఓపిక పడతా. ప్రజల్లో చైతన్యం తీసుకువస్తా. రెండో ఏడాది కర్ర పట్టుకుని తిరుగుతా. ఎవరి ఇంటి ముందైనా చెత్త కనపడితే మిమ్మల్నే నిలదీస్తా. ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. మనలో కూడా మార్పు రావాలి. నాపై పెద్ద బాధ్యత పెట్టారు. ఎన్నో ఆశలతో నన్ను గెలిపించారు. మొదటి పది నెలల్లోనే శాశ్వత పట్టాలు అందిస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు, నేను వ్యక్తిగతంగా ఇచ్చిన హామీలు నెరవేరుస్తా. వంద పడకల ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో నిర్మిస్తాం. అందుకు మీ అందరి సహకారాలు కావాలి. నేను ఎక్కడికి వెళ్లినా మంగళగిరి నా గుండెల్లో ఉంటుందని చెప్పారు.

## ఉండి కోసం రఘురామ మరో ప్రయత్నం-పోలీసులతో చర్చలు..!



అమరావతి(నేటి సత్తా విలేకరి)ఏప్రియల్, 4 :: ఏపీలో తొలిసారి ఉండి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన కనుమూరు రఘురామకృష్ణంరాజు ఆ తర్వాత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కూడా అయ్యారు. అయితే తొలిసారి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉండి నియోజకవర్గంపై ఎమ్మెల్యే అయిన తర్వాత నుంచీ ప్రత్యేకంగా ఫోకస్ పెడుతున్న రఘురామకృష్ణంరాజు పలు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇవాళ మరో కార్యక్రమం చేపట్టేందుకు పోలీసులతో చర్చించారు. ఉండిలో ఎమ్మెల్యేగా గెలిచాక రఘురామరాజు స్థానికంగా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా నిధుల సేకరణను ప్రారంభించారు. దీంతో ఆ వ్యవహారం చర్చనీయాంశమైంది. అప్పట్లో రఘురామకృష్ణరాజుకు పారిశ్రామికవేత్తలు, సినీ పెద్దలతో ఉన్న సంబంధాలతో వారంతా నిధులు ఇచ్చారు. వాటితో ఉండి నియోజకవర్గం అభివృద్ధి చేపడుతున్నారు.అలాగే తాజాగా ఉండి ప్రజలకు ఓ రిక్వెస్ట్ చేశారు. ఉగాది నుంచి ఉండి నియోజకవర్గంలో ఫోటో కొట్టు, ప్రైజ్ మనీ పట్టు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చిన రఘురామ..ఎవరైనా పంట కాలువలలో ప్లాస్టిక్ , ఏ విధమైన చెత్త గాని వేస్తే రూ.వెయ్యి జరిమానా విధిస్తామన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే సద్దుదేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఇదే క్రమంలో ఇప్పుడు క్రైమ్ రహిత నియోజకవర్గంగా ఉండి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడంలో భాగంగా నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో, ముఖ్యంగా పాఠశాలలు, ఆలయ ప్రాంగణాలు, కూడళ్లలో సుమారు వెయ్యి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనిపై ఇవాళ పోలీసు శాఖ అధికారులతో ఆయన చర్చలు జరిపారు. పోలీసు శాఖతో కలిసి సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని రఘురామ ట్వీట్ చేశారు. ఈ సీసీ కెమెరాల ఏర్పాటు రెండు నెలల్లో పూర్తి చేస్తామన్నారు.తనను గెలిపించిన ఉండి ప్రజల భద్రత కోసం రఘురామ చేస్తున్న మరో ప్రయత్నంపై స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన రఘురామరాజు ఉండిని తన సొంత నియోజకవర్గంగా మార్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ స్పీకర్ గా తన పరపతి ఉపయోగించి నియోజకవర్గం కోసం రఘురామ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ జరుగుతోంది.

## ఇక జగన్ నాకు డోంట్ కేర్.. తేల్చేసిన షర్మిల



అమరావతి: ఏపీలో గత ఎన్నికల ముందు నుంచే అన్న వైఎస్ జగన్ తో విభేదిస్తూ వచ్చిన వైఎస్ షర్మిల ఇవాళ తమ వివాదాలపై ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. జగన్ ను ఇక లెక్క చేసేది లేదంటూ తేల్చిచెప్పేశారు. కుటుంబ వారసత్వంగా వచ్చిన ఆస్తుల విషయంలో జగన్ వ్యవహరిస్తున్న తీరుపై మరోసారి షర్మిల నిప్పులు చెరిగారు. "తల్లిపై కేసు వేసిన కొడుకుగా.. మేనల్లుడి, మేనకోడలి ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్ మిగిలిపోతారంటూ వ్యాఖ్యానించారు.తన బిడ్డలకు కుటుంబ ఆస్తులు ఇస్తున్నట్లుగా జగన్ మోహన్ రెడ్డి స్వయంగా ఎంవోయూలో సంతకం పెట్టారని షర్మిల తెలిపారు. కానీ ఇప్పటివరకూ ఎలాంటి ఆస్తులు తనకు ఇవ్వలేదన్నారు. సరస్వతీ సిమెంట్స్ లో తనకు వాటాగా వచ్చిన వాటాల్ని తన తల్లి విజయమ్మకు గిఫ్ట్ డీడ్ చేశారని, కానీ ఇప్పుడు తల్లి మీదే కేసు వేసి మోసం చేస్తున్నారని షర్మిల ఆరోపించారు. జగన్ తనను ప్రభావితం చేసే స్థాయి దాటిపోయారని షర్మిల తెలిపారు. ఆయన తనకు ఆస్తులు ఇస్తాడా లేదా అన్నది డోంట్ కేర్ అన్నారు. దానిపై ఆలోచించడం లేదన్నారు.ఇప్పటికే సరస్వతీ పవర్ వాటాల విషయంలో తల్లి విజయమ్మకు తాను బదిలీ చేసిన గిఫ్ట్ డీడ్ రద్దు చేయాలంటూ జగన్ హైదరాబాద్ లోని కంపెనీల జాతీయ లా ట్రైబ్యునల్ ను ఆశ్రయించారు. తాను గతంలో చెల్లెలు షర్మిలతో సంబంధాలు బాగున్నప్పుడు బదిలీ చేసిన వాటాల్ని ఇప్పుడు రద్దు చేయాలని ట్రైబ్యునల్ ను కోరారు. కానీ విజయమ్మ మాత్రం అవి తమ కుటుంబ ఆస్తులని, వాటిని కోరే అధికారం జగన్ కు లేదని ట్రైబ్యునల్ కు దాఖలు చేసిన అఫిడవిట్ లో పేర్కొన్నారు.ఈ వివాదం నడుస్తున్న నేపథ్యంలో షర్మిల చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతున్నాయి. ముఖ్యంగా ఆ కేసు గెలుస్తామన్న ధీమా సడలిపోవడం వల్లే షర్మిల ఇలాంటి వ్యాఖ్యలు చేశారా అన్న చర్చ మొదలైంది. లేకపోతే ట్రైబ్యునల్ తీర్పు రాకముందే షర్మిల ఇలా జగన్ ను డోంట్ కేర్ అంటూ ఎందుకు చెప్పారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

## ఏపీలో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన




అమరావతి: రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల పంపకం కొనసాగుతోంది. ఇటీవల 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించగా, ఈరోజు మరో 38 కమిటీలకు ప్రభుత్వం నియామకాలు చేసింది. ఇందులో 31 టీడీపీకి, 6 జనసేనకు, ఒకటి బీజేపీకి దక్కింది. త్వరలోనే మిగతా కమిటీలకు ఛైర్మన్లను ప్రకటిస్తామని కూటమి ప్రభుత్వం వెల్లడించింది. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 218 మార్కెట్ కమిటీలు ఉన్నాయి.

## నిర్దోషులను షర్మిల బలి చేయాలనుకుంటోంది: రోజా



ఒకరిపై పెంచుకున్న అసూయ, ద్వేషంతో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతిలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల కీలుబొమ్మగా మారారని మాజీ మంత్రి రోజా విమర్శించారు. వివేకాను తామే చంపామని చెప్పుకున్న అసలు హంతకులను అప్రూవర్లుగా మార్చారని... వారికి బెయిల్ వచ్చేలా చేసి, నిరంతరం కాపాడుతూ, టీవీల్లో వారిని హీరోలుగా చూపిస్తున్నారని మండిపడ్డారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే వివేకా హత్య జరిగిందని చెప్పారు. కేసును సీబీఐకి అప్పగించాలని, విచారణను పక్క రాష్ట్రానికి మార్చాలని చెప్పారని... ఇప్పుడు అధికారంలో టీడీపీనే ఉన్నా తమపై పడి ఏడుస్తున్నారని అన్నారు. వివేకా హత్య కేసులో నిర్దోషులను బలి చేయాలన్న ఆరాటం షర్మిలకు ఎందుకని రోజా ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు రూపొందించుకున్న కుట్రలో షర్మిల ఒక అస్త్రంగా మారారని విమర్శించారు. ఇందులో భాగంగానే నిర్దోషులపై బురద చల్లుతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. సొంత అన్న జగన్ ను ఇబ్బంది పెట్టడమే మీ అసలైన లక్ష్యమని అన్నారు.

## ఫైర్ సేఫ్టీ అలారం ఎందుకు పని చేయలేదో దర్యాప్తు చేస్తున్నాం: అనిత



అమరావతి: ఏపీ సచివాలయంలోని 2వ బ్లాక్ లో ఈ ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఘటన జరిగిన ప్రదేశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు చీఫ్ సెక్రటరీ విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, హోం మంత్రి అనిత, జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా ఉన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ... అగ్నిప్రమాదంపై శాఖాపరమైన విచారణ జరుగుతుందని చెప్పారు. బ్యాటరీ రూమ్ పూర్తిగా కాలిపోయిందని తెలిపారు. ఫైర్ సేఫ్టీ అలారం ఎందుకు పని చేయలేదో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతుందని తెలిపారు. సచివాలయంలోని అన్ని బ్లాక్స్ ను పూర్తిగా తనిఖీ చేసి అగ్నిప్రమాదాల విషయంలో ఏమేరకు సురక్షితంగా ఉన్నాయో రిపోర్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం, హోం మంత్రి, ఆర్థిక మంత్రి ఉండే కీలక బ్లాకులో ప్రమాదం జరగడం పట్ల ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఎడిటోరియల్

## సుంకాల ప్రకంపనలు

ప్రపంచంతో అమెరికా అధ్యక్షుడు చేస్తున్న వాణిజ్యయుద్ధం తీవ్రస్థాయికి చేరుకుంది. జానపదచిత్రాల్లో ఒకరు ఆగ్నేయాస్త్రాన్ని ప్రయోగిస్తే ఎదుటివారు వారుణాస్త్రాన్ని వాడినట్టుగా ఉంది ఈ ప్రతీకార సుంకాల యుద్ధం. ఏప్రిల్ ఒకటిన తాను ఈ కార్యక్రమాన్ని చేపడితే ఏప్రిల్ ఫూల్ అనుకుంటారని సందేహం కలిగి ఈ కక్షతీర్చుకొనే కార్యక్రమాన్ని మర్నాటికి వాయిదావేశారు. ఆహాఓహో అంటూ చప్పట్లు కొట్టే ఓ బృందాన్ని పక్కనపెట్టుకొని, 'లిబరేషన్ డే' పేరిట ఇప్పుడు ఆయన నిర్వహించిన కార్యక్రమాన్ని చూస్తున్నవారికి ట్రంప్ ఎలా కనిపించారో తెలియదు మరి. దేశాల పేర్లన్నీ అక్షరక్రమంలో రాసుకొచ్చి, స్కూలు టీచరు మార్కులు వేస్తున్నట్టుగా ఒక్కోదేశానికీ సుంకాలశాతం నిర్ణయించారు. మిత్ర, శత్రు భేదం లేకుండా ప్రతీకారం తీర్చుకున్నారు. పేదదేశాలనూ మోదేశారు, పెంగ్విన్‌లు నివసించే దీవులమీద కూడా పదిశాతం వడ్డించారు.గతపాలకుల కుట్రలు నిర్లక్ష్యం కారణంగా రోగానపడిన దేశాన్ని ఈ చర్యతో ఉద్ధరించానని ట్రంప్ చెప్పుకున్నారు. దేశం ఆర్థికంగా కళకళలాడుతుందని, పారిశ్రామికంగా పరుగులుపెడుతుందని, తయారీరంగం ఎదిగి ఉద్యోగ ఉపాధులు వెల్లివిరుస్తాయని గొప్పలకు పోయారు. ప్రత్యక్షయుద్ధాల తరువాత యావత్ ప్రపంచాన్ని తీవ్రంగా కుదిపేస్తున్న ఈ వాణిజ్యయుద్ధంలో అభివృద్ధిచెందుతున్న దేశాలు ప్రధానంగా బలికావచ్చు. ఆపరేషన్ ముగిసింది, రోగి మరింత ఆరోగ్యంగా ఉన్నాడని ట్రంప్ ఈ కార్యక్రమం అనంతరం గొప్పలకు పోయారు కానీ, అమెరికా ఆర్థికవ్యవస్థకు ఈ నిర్ణయం అత్యంత కీడు చేకూర్చబోతున్నదని విశ్లేషకుల అంచనా. అసత్యాలు, అర్థసత్యాలతో, పునరుజ్జీవం వంటిమాటలతో ఆయన ప్రజలను మభ్యపెడుతున్నారని, మాంద్యంవైపు దేశాన్ని నెట్టేస్తున్నారని విమర్శలు తీవ్రమైనాయి. ఈ సుంకాల శాతాన్ని ఏ ప్రాతిపదికన నిర్ణయించారన్న ప్రశ్నలూ వినబడుతున్నాయి. సుంకాల్లో తేడా బట్టికాక, ప్రధానంగా ఆయాదేశాలతో ఉన్న వాణిజ్య లోటు ఆధారంగా ఈ రేట్ల నిర్ణయం జరిగినట్టు కొందరి అనుమానం. పరస్పర ఆధారిత ప్రపంచ ఆర్థికవ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తూ, అమెరికాను ఉన్నతంగా నిలబెడతానంటున్న ట్రంప్ తమను నరకంవైపు నడుపుతున్నాడని అమెరికన్లకు అర్థంకావడానికి కొంతసమయం పడుతుంది. వారికి కర్తవ్యం బోధపడేవరకూ మిగతా ప్రపంచం ట్రంప్ దూకుడు భరించక తప్పదు.మోదీ మంచిమిత్రుడే కానీ, మనలను సరిగా చూడడం లేదంటూ ట్రంప్ ఎప్పటిలాగానే అదే ఆరోపణచేశారు. ఆయన ఏదో హడావుడిలో 26 అన్నారు గానీ, భారత్‌మీద 27శాతం టారిఫ్ విధించినట్టు వైట్‌హౌస్ తరువాత సరిదిద్దింది. చాలాదేశాల విషయంలో ఇదే గందరగోళం. ఇక, సుంకాలదెబ్బనుంచి మన ఫార్మారంగాన్ని మినహాయించడం అమెరికాకు అత్యవశ్యకం కావచ్చుగానీ, అత్యధిక ఎగుమతులు జరుపుతున్న ఇక్కడి జనరిక్ ఔషధరంగానికి ఊరటనిచ్చే అంశం. చైనా, వియత్నాం, థాయిలాండ్, బంగ్లాదేశ్ వంటి దేశాలమీద ట్రంప్ అత్యధికటారిఫ్‌లు విధించడం మనకు టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్ తదితర కొన్ని కీలక రంగాల్లో ఆధిపత్యం పెంచుకోవడానికి కొత్త అవకాశమని కొందరి విశ్లేషణ. సెమీకండక్టర్లలో అగ్రగామిగా ఉన్న తైవాన్‌కు ట్రంప్ పెట్టిన వాతను మనకు అనుకూలంగా మార్చుకోవడం ఎలా? అన్న చర్చలూ నడుస్తున్నాయి. అయితే, లబ్ధి అందిపుచ్చుకోగలిగే స్థితిలో మనం ఉన్నామా అన్నది ప్రశ్న. మౌలిక సదుపాయాల్లో భారీ పెట్టుబడులు, గరిష్ట ఉత్పత్తి స్థాయి ఇత్యాది అంశాలమీద సదరు ప్రయోజనం ఆధారపడివుంటుంది.ట్రంప్ టారిఫ్‌లతో అన్నిరంగాలు దెబ్బతింటాయని, ఆర్థికవ్యవస్థ అతలాకుతలం అవుతుందని విపక్షనేత రాహుల్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, ఇంకా సాగిలబడుతూనే ఉంటారా, ఇకనైనా నిలబడతారా? అని ఓ ప్రశ్నవేశారు. ట్రంప్‌తో వ్యవహరించడం ఎలా? అన్నది మోదీని చూసి నేర్చుకోవాలని అమెరికా పెద్దలు, మీడియా వ్యాఖ్యాతలు ఇటీవలే ఓ వ్యాఖ్య చేశారు. ట్రంప్‌తో తొలిభేటీకి ముందే భారతదేశం ఇంధనాలు, ఆయుధాల కొనుగోలు వంటి పలు నిర్ణయాలతో ఆయనను ప్రసన్నం చేసుకుంది. విస్కీనుంచి విలాసవంతమైన కార్లవరకూ పన్నులు తగ్గించి మస్క్‌ను సైతం మచ్చిక చేసుకుంది. ముందుగానే వాణిజ్యచర్చలు ఆరంభించి, ఈ ఏడాది చివర్లోగా ద్వైపాక్షిక ఒప్పందానికి మార్గం సుగమం చేసుకుంది. ఆ ఒప్పందంలో మనం నిటారుగా నిలబడి స్వప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించగలమా అన్నది ప్రధానం. ప్రస్తుతానికి సుంకాల యుద్ధంనుంచి తప్పించుకోలేకపోయినా, త్వరలోనే పరిస్థితులు చక్కబడతాయని, ఇతరత్రా ప్రయోజనాలు, అవసరాల రీత్యా భారత్‌తో ట్రంప్ లెక్కలు వేరుగా ఉంటాయని ఆశించాలి.

# అకాల వర్షంతో రైతులను తీవ్రంగా నష్టపరిచింది



రాయల్ జర్నలిజం(పిట్టలవానిపాలెం) ఏప్రియల్ 04 :పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి కురిసిన వర్షం రైతులను తీవ్రంగా నష్టపరిచింది. కోత అనంతరం కళ్లాల్లో అరబోసిన ధాన్యం పూర్తిగా తడవడంతో, రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాత్రి వర్షం అకస్మాత్తుగా పడటంతో ధాన్యాన్ని కాపాడే అవకాశం లేకుండా పోయింది. ధాన్యం పూర్తిగా తడిసి, తేమ పెరిగిపోవడంతో దానికి మద్దతుధర రావడం కూడా అనుమానంగా మారింది. రైతులు తడిసిన ధాన్యాన్ని ఎత్తేందుకు, వేరు చేసేందుకు తీవ్ర శ్రమ పడుతున్నారు. మట్టితో కలిసిపోయిన ధాన్యాన్ని బస్తాల్లో వేసి ఎండబెట్టడం కూడా పెద్ద సవాలుగా మారింది.రైతులు ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని తగిన ధరకు కొనుగోలు చేయాలని, నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. రుణాలు చేసి పంట పండించాం. ఇప్పుడు ధాన్యం పూర్తిగా తడవడంతో అమ్ముకోవడానికి కూడా పరిస్థితి లేదు అంటూ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# నాటుసారా నిర్మూలన పై ప్రజలకు ముందుగా అవగాహన కల్పించాలి: జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్




రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 04 : జిల్లాలో నాటుసారా నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లో నాటు సారా నిర్మూలన జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో నాటుసారా తయారు చేసే గ్రామాలను గుర్తించాలన్నారు. జిల్లాలో నాటుసారా నిర్మూలనకు గ్రామస్థాయి, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. ముందుగా గ్రామాలలో నాటుసారా నిర్మూలన పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నాటు సారా తయారు చేయడంలో మార్పులు రానట్లయి తే గ్రామాలలో తయారీ దారులపై దాడులు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పోలీస్, ఎక్సైజ్ శాఖ, అటవీ శాఖ అధికారులు సమన్వయముతో పనిచేసి నాటుసారా నిర్మూలనకు కృషి చేయాలని ఆయన అన్నారు. నాటు సారా తయారీదారులు మానుకున్నట్లయితే వారి జీవనోపాధులు మెరుగుపరచడానికి గిరిజన సంక్షేమశాఖ ద్వారా బ్యాంకు రుణాలు అందించ డానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లాఅటవీ శాఖ అధికారి భీమా నాయక్, ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సహజ ప్రసవము తక్కువ ఖర్చుతో కూడుకున్నది: డాక్టర్ విజయలక్ష్మి



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 04 : రాష్టంలో సీజేరియన్ ప్రసవాలను తగ్గించి సహజ ప్రసవాలను పెంచేందుకు రాష్ట ప్రభుత్వం కృషి చేస్తోంది అని బాపట్ల ఏరియా వైద్యశాల గైనకాలజిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. రాష్ట ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ పిలుపుమేరకు బాపట్ల శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె సిద్ధార్థ ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ విభాగ సూపర్నెంట్ డాక్టర్ విజయలక్ష్మి సహజ ప్రసవము వలన కలుగు ఉపయోగాలు గురించి శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ వో) మార్గదర్శకాల ప్రకారం మొత్తం ప్రసవాల్లో సిజేరియన్లు 10 నుంచి 15 శాతానికి మించకూడదు అని అన్నారు. అయితే రాష్టంలో మొత్తం ప్రసవాల్లో 45 శాతం సిజేరియన్లు ఉంటున్నాయని ప్రభుత్వాస్పత్రుల్లో 32 శాతం మేర ఈ తరహా కాన్పులు జరుగుతున్నాయి అని తెలిపారు. దీంతో ప్రభుత్వాస్పత్రుల్లో కొంత కాన్పుల నియంత్రణకు ఇప్పటికే పలు చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. సహజ ప్రసవము తక్కువ ఖర్చుతో కూడుకున్నదని, ప్రసవము తర్వాత తల్లి మానసికంగా శారీరకంగా త్వరగా కోలుకుంటారు. తమ పనులు తాను త్వరగా చేసుకోగలరని, తల్లి బిడ్డల అనుబంధం బాగా బలపడుతుందని, తల్లి త్వరగా బిడ్డకి పాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది అని అన్నారు. దీని ద్వారా బిడ్డకి శ్వాస కోస సమస్యలు, పేగు సమస్యలు చాలా తక్కువగా సంభవిస్తాయని, సహజ కాన్పు ద్వారా సంతానోత్పత్తి సమస్యలు తగ్గుతాయి అని తెలిపారు. ఆసుపత్రుల్లో ఉండు రోజులు తక్కువ అని అన్నారు. సిజరియన్ కాన్పు ఖర్చుతో కూడుకున్నది. ఆసుపత్రిలో ఉండాల్సిన రోజులు ఎక్కువ అని దీని వలన తల్లికి బిడ్డకి క్రాస్ ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశం ఉందని, సిజరియన్ కాన్పు అయిన వెంటనే బిడ్డకి పాలు ఇవ్వలేరని, మొదటి సిజరిన్ తర్వాత రెండో కాన్పు ప్రమాదకరమైనదిగా ఉంటుందని, సిజేరియన్ కాన్పు తర్వాత తల్లి తన సాధారణ పనులు త్వరగా చేసుకోలేదని ఆమె తెలిపారు.

# తక్షణ సహాయం అవసరమైనప్పుడు "శక్తి యాప్" ఎంతగానో ఉపయోగపడుతుంది



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఏప్రియల్ 04 : తక్షణ పోలీస్ సహాయం కోసం మహిళలు "శక్తి యాప్" వినియో గిం చుకునే విధానం గురి ంచి జిల్లాలోని శక్తి బృం దాలు విస్తృత అవగాహన కల్పిస్తున్నాయి. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ ఎస్సై చంద్రావతి ఆధ్వర్య ంలోని శక్తి బృందం శుక్రవారం బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలోని విద్యార్థినిలకు "శక్తి యాప్" గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సుమారు 200 మంది విద్యార్థినిలు పాల్గొ న్నారు. కొందరు విద్యార్థి నీలను ఎంపిక చేసి వారి తో శక్తి వారియర్ గ్రూప్ లను ఏర్పాటు చేసి గ్రూప్ యొక్క ప్రత్యేకతలను వివ రించారు. ఈ సం దర్భం గా మహిళా ఎస్ఐ మా ట్లాడుతూ "శక్తి యాప్" మహిళల భద్రత కొరకు రూపొందిం చబడి ంద న్నారు. అత్యవసర పరిస్థితు



లలో పోలీస్ తక్షణ సహాయం అవసరమైనప్పుడు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. శక్తి యాప్ లోని ఎస్ఓఎస్ (%ంశీం%) బటన్ ప్రెస్ చేస్తే క్షణాల్లో సమీపంలోని పోలీసులకు సమాచారం చేరుతుందన్నారు. ఫోన్ లొకేషన్ ఆధారంగా 10 నిమిషాలలో పోలీసులు బాధితుల వద్దకు చేరుకొని వారికి భద్రత కల్పిస్తారన్నారు. దీనిలోని హ్యాండ్ షేక్ ఆప్షన్ ను ఇనేబుల్ చేసుకుంటే ఆపద సమయంలో ఫోన్ ను షేక్ చేస్తే చాలు దగ్గరలోని పోలీసులకు సమాచారం వెళుతుందన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసే సమయంలో యాప్ లోని సేఫ్ ట్రావెల్ అను ఆప్షన్ ఎంచుకొని దానిలో ఎక్కడ నుండి ఎక్కడికి వెళుతున్నారు అను వివరాలు నమోదు చేస్తే వెళుతున్న మార్గాన్ని కంట్రోల్ రూమ్ నుండి ట్రాక్ చెయ్యబడుతుందన్నారు. వెళ్లవలిసిన మార్గంలో కాకుండా వేరే మార్గంలో వాహనం వెళుతుంటే వెంటనే దగ్గరలోని పోలీసులకు సందేశం వెళుతుందని క్షణాల్లో పోలీసులు బాధితురాలు ఉన్న ప్రదేశానికి చేరుకొని రక్షణ కల్పిస్తారని తెలిపారు. ప్రతీ మహిళా "శక్తి యాప్" ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలో మహిళల రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. మన భద్రత మన చేతుల్లోనే ఉందిని తెలిపారు.

# పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా గుంజి వెంకట్రావు

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి**

**అన్నదాతలకు బాసటగా నిలవాలని పిలుపు**



రాయల్ జర్నలిజం(పర్చూరు) ఏప్రియల్ 04 : పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పావులూరు కు చెందిన ఇంకొల్లు మాజీ జడ్పిటిసి సభ్యులు గుంజి వెంకట్రావు నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి గుంజి వెంకట్రావుకు శుభాకాంక్షలు తెలిపారు. అన్నదాతల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అన్నదాతల అభ్యున్నతి కి అనునిత్యం బాసటగా నిలవాలని సూచించారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ లక్ష్యాలు రైతుల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంట ఉత్పత్తులను మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం - వేగేశన నరేంద్ర వర్మ



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 04 : పేదప్రజలను ఆడుకోవటం లో తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లవేళలా ము0దుంటుందని నియోజకవరగా శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. నియోజకవర్గం లోని కర్లపాలెం మండలంలో అర్హులైన 5 ఐదుగురు లబ్ధిదారులు తుమ్మలపల్లి గ్రామానికి చెందిన నక్కల గోపిచంద్ కు రూ. 3,24,082/-, మల్లారపు వాసుదేవరావు కు రూ.1,38,243/-, పేరలి గ్రామానికి చెందిన దబ్బకూటి నాగయ్య కు రూ.60,000/-, గణపవరం గ్రామానికి చెందిన గూడూరి శేషగిరిరావు కు రూ.50,524/-, కర్లపాలెం గ్రామానికి చెందిన షేక్ జమిల్లా బేగం కు రూ.47,567/- లను వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన CMRF చెక్కులను శుక్రవారం శాసన సభ్యుని నివాసం వద్ద లబ్ధిదారులకు నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ స్వయంగా అందజేశారు.

# చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది

## దేశ రాజకీయాలలో చంద్రబాబు పాత్ర కీలకం

## రోజుకు 20 గంటలు పనిచేసే ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కడే

రాయల్ జర్నలిజం(పర్చూరు) ఏప్రియల్ 04 : ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో నవ్యాంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గారు పేర్కొన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరిలో కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బలమైన కంచుకోటగా నిలిచిందన్నారు. కార్యకర్తలు, నేతల సమన్వయం కృషి వల్ల పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందన్నారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు అందించిన ఘనత కుప్పం నియోజకవర్గ ప్రజలదే నన్నారు. రాష్ట్రానికి రోజుకు 20 గంటలు పని చేసే సత్తా శక్తి ఉన్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమే పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కి కుప్పం నియోజకవ ర్గంలో కంచుకోటగా ఉందని రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలను కంచుకోటగా తయారు చేస్తామన్నారు. కుప్పం నియోజకవర్గం తిరుగులేని నియోజక వర్గంగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు పనిచేసు ్తన్నారని పేర్కొన్నారు.



**ఎమ్మెల్యే సాంబశివరావు సూచించిన ప్రధాన అంశాలు....**

చంద్రబాబు నాయుడు అంకితభావం, ప్రజాప్రేమ, కృషి అన్నీ ఈ తొమ్మిది నెలల పాటు జరిగిన మహత్తర పాదయాత్రలో స్పష్టంగా కనిపించాయి.9 నెలలు 75,000 కిలోమీటర్ల మేర రాష్ట్రమంతా కాలినడకన ప్రయాణం,ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వారికి మార్గదర్శనం ఇవ్వడం. చంద్రబాబు నాయుడు గారు బాగాకష్టపడతారు. మనం రోజుకి 8 గంటలే పని చేస్తాం.వయసు 60 ఏళ్లు దాటినా, రోజుకు 24 గంటల్లో కేవలం 3-4 గంటలే నిద్రించి, మిగిలిన సమయాన్ని ప్రజలతో గడపడం.ఎండ, వానా అన్నదీ పట్టించుకోకుండా నిరంతరాయంగా పాదయాత్ర,భవిష్యత్ తరాలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రతి ప్రాంతాన్ని సందర్శించి నేరుగా సమస్యలు వినడం.ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించడం.చంద్రబాబు నేతృత్వం క్రింద రాష్ట్రాభివృద్ధికి దారి చూపే ఈ పాదయాత్ర, ప్రజలతో ఆయన బంధాన్ని చూపించే చిరస్థాయి గుర్తుగా నిలిచిపోతుంది.పార్టీ పునర్నిర్మాణంలో కార్యకర్తల పాత్ర - జెండా, అభిప్రాయాలను ప్రజల్లో మరింత విస్తృతంగా వ్యాపింపజేయాలని సూచించారు.ప్రజలకు నిజమైన అభివృద్ధి ఎవరు చేయగలరో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.నూతన వ్యూహాలతో ముందుకు సాగడం %-% పార్టీ భవిష్యత్తు ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి కార్యకర్త కూడా కృషి చేయాలని సూచించారు.కుప్పంలో టీడీపీకి తిరుగులేదని ధీమా %-% స్థానికంగా టీడీపీ బలోపేతానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని హితవు పలికారు.ఈ సమావేశంలో అనేక ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పార్టీ తమ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



# ఏరియా వైద్యశాలకు నిధులు కొరత....



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 04 : భాజపా యువ మోర్చా అధ్యక్షుడు నాళం నరేష్ ఆధ్వర్యంలో బాపట్ల ఏరియా వైద్యశాలలో సూపరిండెంట్ సిద్ధార్థను కలిసి వైద్యశాలలో రోగులకు కావలసిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. మార్చురీ లాకర్స్ గదులు, బాక్సుల కొరత, ఉందని ఆయన తెలిపారు. శుక్రవారం విజయవాడలో బీజేపీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీవైఎం అధ్యక్షుడు మిట్ట వంశీకృష్ణను కలిసి సన్మానించారు. అనంతరం బాపట్ల ఏరియా వైద్యశాలకు నిధుల కొరత ఉందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకువెళ్లాలని ఆయనను కోరారు. ఆయన తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యువ మోర్చా సభ్యులు బొమ్మిశెట్టి ప్రసాద్, ఇమ్మడిశెట్టి ప్రసాద్, రాము, మారం మణి, బాలాజీ, సుజిత్, సూర్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ విద్యా-అందరి బాధ్యత నినాదంతో బడి బాట ప్రచారం



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 04 : ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించండి, అందరికీ విద్య- మనందరి బాధ్యత పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దాం రండి అంటూ చుండూరు మండలం వేటపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బట్టు వెంకయ్య ద్విచక్ర వాహనంపై తెనాలి డివిజన్, గుంటూరు డివిజన్, బాపట్ల డివిజన్లో పర్యటిస్తూ అందరికీ విద్యా-అందరి బాధ్యత అనే నినాదంతో శుక్రవారం బాపట్ల గడియారం స్తంభం సెంటర్లో ద్విచక్ర వాహనంపై మైకులో ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం పిల్లలకు ఉచిత విద్య కోసం రూ. వందల కోట్లు ఖర్చు చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో అర్హులైన ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులను తీర్చి దిద్దుతున్నారని, విద్యార్థులకు ఉచితంగా సమ దుస్తులు, పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, బెల్టులు ప్రభుత్వం అందజేస్తుందని ప్రజలకు తెలియజేస్తున్నారు.

# తెలుగు జాతికి బాపట్ల ఆయువుపట్టు

రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 04 : తెలుగు జాతికి ఆయువుపట్టు లాంటిది బాపట్ల జిల్లా అని ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్ డి.చక్రపాణి అన్నారు. బాపట్ల జిల్లా తృతీయ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర అవతరణకు ఇక్కడే పునాదులు పడ్డాయని, తెలుగు సాహిత్యం ఇక్కడే ఓనమాలు దిద్దుకుందని, తెలుగు పద్యం బాపట్ల జిల్లాలోనే పుట్టింది, తెలుగు లిపి కూడా బాపట్ల జిల్లాలోనే పురుడు పోసుకుందని, తెలుగు తల్లికి కూడా బాపట్లే పుట్టినిల్లు ఆంధ్రుల చరిత్ర కూడా బాపట్ల జిల్లాలోనే ప్రారంభమైంది. ఈ విధంగా తెలుగు వారి వైభవానికి బాపట్ల ముత్యాల పందిరి వేసిందనీ డి.చక్రపాణి అన్నారు. ఆంధ్ర మహాభారతాన్ని బాపట్ల కు చెందిన ఎర్రాప్రగడ గట్టెక్కించారని అద్దంకి కి చెందిన పద్య కవి డివిఎం సత్యనారాయణ



తెలియజేశారు. బౌద్ధానికి పెద్దపీట వేసి, ఆచార్య నాగార్జునుడి జన్మస్థలంగా భాసిల్లుతున్నది బాపట్ల జిల్లా అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. సభకు ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డబ్ల్యూ ఏ జి కే మూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రఘునాథ రెడ్డి, సుశీల కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ ప్యార్లీ సునీల్ కుమార్, సెర్చ్ కార్యదర్శి సి హెచ్ పార్థసారథి, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, ఉపాధ్యాయ నాయకులు గురజాల శ్రీనివాసరావు, తెలుగు పండితులు పరిమి సుబ్రహ్మణ్యం శాస్త్రి,విశ్రాంత రైల్వే ఉద్యోగి మానం అప్పారావు, నాయకులు ఉమా రెడ్డి రామారావు, సీనియర్ సిటిజన్స్ నాయకులు జీవి బ్రహ్మం, శ్రీహరి రావు, బందా బాబు,జన విజ్ఞాన వేదిక కార్యదర్శి యాజలి భాస్కరరావు, మాజీ కౌన్సిలర్ జిట్టా కన్యాకుమారి, యోగా గురువు ధూళిపాళ్ల శైలజ, చిత్రకారుడు జీవి, రావూరి నరసింహ వర్మ, మాజీ సైనికుల సంఘం నాయకులు కృష్ణారావు, విశ్రాంత తాసిల్దారులు సత్యనారాయణ, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయ భవనాలు నిర్మింపజేసిన చక్రపాణిని పట్టణంలోని పలు సంఘాల వారు ఘనంగాసన్మానించి,ఆయన సేవలను కొనియాడారు.

# తమిళనాడు రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడి నియామకంపై అన్నామలై ఆసక్తికర వ్యాఖ్య



న్యూఢిల్లీ : తమిళనాడు రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడి నియామకంపై ఆ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో తాను లేనని ఆయన స్పష్టం చేశారు. పలు రాష్ట్రాల్లో నూతన అధ్యక్షుల నియామకంపై బీజేపీ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. ఈ సమయంలో అన్నామలై చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.తమిళనాడులో బీజేపీ నాయకత్వం కోసం నేతలు ఎవరూ పోటీ పడరని, అందరం కలిసి ఏకగ్రీవంగా ఒక నాయకుడిని ఎన్నుకుంటామని అన్నామలై తెలిపారు. తాను కూడా ఈ రేసులో లేనని ఆయన స్పష్టం చేశారు. పార్టీకి మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు.పార్టీ ప్రగతి కోసం ఎంతోమంది తమ ప్రాణాలను అర్పించారని ఆయన గుర్తు చేశారు. బీజేపీ ఎప్పటికీ బాగుండాలని కోరుకునే వ్యక్తిని అని అన్నామలై అన్నారు. తాను ఎలాంటి రాజకీయ ఊహాగానాలపై స్పందించలేనని ఆయన తేల్చి చెప్పారు. ఇతర పార్టీల మాదిరిగా బీజేపీలో అధ్యక్ష పదవి కోసం 50 మంది నేతలు నామినేషన్ వేసే పరిస్థితి ఉండదని ఆయన అన్నారు.

# సిఫారసు లేఖలపై అనూహ్య నిర్ణయం

## దర్శనాలపై ఈవో తాజా ప్రకటన..!



అమరావతి: టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు ఇక ఆన్‌లైన్‌లోనే స్వీకరించాలని నిర్ణయించారు. ఇందు కోసం ప్రత్యేక పోర్టల్ సిద్దం చేస్తున్నారు. ఇదే సమయంలో ఈవో శ్యామలరావు తిరుమలలో వేసవిలో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా తీసుకో వాల్సిన చర్యల పైన అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం.. వసతి..సేవల పైన ఈవో కీలక ఆదేశాలు ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వం నుంచి వచ్చిన అభ్యర్థన మేరకు టీటీడీలో ఆ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల అనుమతిస్తున్నారు. అయితే, బ్రేక్ దర్శనాల కోసం వస్తున్న లేఖలు.. ఒత్తిడి కారణంగా సాధారణ భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. దీంతో, సిఫారసు లేఖలను పరిమితం చేయాలని డిసైడ్ అయ్యారు. అందులో భాగంగా తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను ఇక నుంచి ఆన్ లైన్ పోర్టల్ ద్వారా మాత్రమే స్వీకరించాలని టీటీడీ నిర్ణయించింది. దీంతో, ఇక నుంచి తెలంగాణకు చెందిన మంత్రులు, ఎంపీ లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పంపే సిఫారసు లేఖలను ఆన్‌లైన్ ద్వారా పంపాల్సి ఉంటుంది.వీరి లేఖలు పంపేందుకు ప్రత్యేక పోర్టల్‌తోపాటు యాప్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఒక ప్రజా ప్రతినిధి తన కోటాలో ఏ రోజు ఎన్ని సిఫారసు లేఖలు ఇవ్వవచ్చో అన్ని మాత్రమే జారీచేసేలా ఈ యాప్ వీలు కల్పిస్తుంది. మ్యాన్యువల్‌గా లేఖలు ఇవ్వాల్సిన అవసరం ఉండదు. ప్రస్తుతం ఏపీలో ఇదే తరహా విధానం అమలవుతున్నది. ప్రజాప్రతినిధులు తమకు కేటాయించిన కోటాకు మించి లేఖలు రాయడం, తీరా అక్కడికి వెళ్లాక ఇబ్బందులు తలెత్తడం వంటి అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొచ్చారు. లేఖలను నియంత్రించటం తో పాటుగా తిరుమల కు వచ్చి అవకాశం దక్కని వారు వాగ్వాదాలకు దిగుతున్నట్లు సిబ్బంది అధికారులకు వివరించ టంతో.. ఈ నిర్ణయం అమల్లోకి తెస్తున్నారు.ఇక, టీటీడీ ఈవో శ్యామలరావు అధికారులతో కీలక సమీక్ష నిర్వహించారు. శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు కల్పిస్తున్న సేవలు, భక్తుల నుండి వస్తున్న సూచనలు , ఫిర్యాదులపై సమీక్ష నిర్ హించారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు కల్పించే సౌకర్యాలు సంతృప్తికరంగా ఉండేలా చర్య తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్వదర్శనం, ప్రత్యేక ప్రవేశ దర్శనం క్యూలైన్లలో భక్తులకు అందుతున్న అన్నప్రసాదాలు, పాలు, తాగునీరు పంపిణీలో భక్తుల నుండి ఎప్పటిక పుడు సమాచారాన్ని సేకరించి సమగ్ర విశ్లేషణాత్మక నివేదిక రూపొందించాలన్నారు. లడ్డూ ప్రసాదాలు పంపిణీ చేసే కౌంటర్ల వద్ద భక్తులకు ఆలస్యం చేయకుండా పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.తిరుమలకు వచ్చే భక్తులకు అందుబాటులో ఉన్న రవాణా సదుపాయాలపై భక్తుల నుండి అభిప్రాయసేకరణ చేపట్టాలని, తద్వారా వారికి మరింతగా మెరుగైన సేవలు అందించవచ్చని సూచించారు. తిరుమలలో రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉచిత బస్సుల సంఖ్యను పెంచాలని సూచించారు. తిరుమలలోని పలు ప్రాంతాలు, కాటేజీలలో పరిశుభ్రతను పెంచేందుకు సిబ్బందికి ప్రత్యేకంగా ఒక యాప్ ను రూపొందించి, ఈ యాప్ పై అవగాహన కల్పించి తద్వారా వచ్చే ఫిర్యాదుల ద్వారా సమస్యలను పరిష్కరించి పరిసరాలు మరింతగా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.భక్తులు టిటిడి వసతి గదులను ఎన్ని గంటలకు ఖాళీ చేస్తున్నారు, తిరిగి ఎన్ని గంటలకు గదు ను భక్తులకు కేటాయిస్తున్నారనే సమగ్ర సమాచారం తెలిసేలా సిబ్బందికి యాప్ రూపొందించి, సదరు యాప్ పై అవగాహన కల్పించి భక్తులకు గదుల కేటాయింపులో ఆలస్యం చేయకుండా కేటాయించాలని స్పష్టం చేసారు. తిరుపతిలో భక్తులు తమ లగేజీని డిపాజిట్ చేసిన తర్వాత తిరుమలకు సకాలంలో లగేజీని చేర్చి భక్తులకు అందజేసేలా చర్యలు చేపట్టాలన్నారు. శ్రీవారి దర్శనం, వసతి సదుపాయాలు, అన్నప్రసాదాలు, క్యూలైన్లలో సదుపాయాలు, కల్యాణకట్ట, రవాణా, విజిలెన్స్ , పారిశుద్ధ్యం వంటి అంశాల పైన ఈవో కీలక ఆదేశాలు ఇచ్చారు.

# ఇంటింటికి వచ్చేస్తున్న అధికారులు..



హైదరాబాద్: కరీంనగర్ నగరపాలక సంస్థ, మున్సిపాలిటీల్లోని ఇళ్లకు ప్రత్యేకంగా కొలతలు నిర్వహిస్తున్నారు అధికారులు. భువన్ యాప్ ద్వారా ఇళ్ల వివరాలను సరిజేస్తూ.. కొత్త పన్నుకు నోటీసులు పంపిస్తుంది. అక్రమ కట్టడాలపై సర్వే చేసి, నోటీసులు జారీ చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచి పెంచిన ఆస్తిపన్ను రాబట్టుకోవాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా వచ్చిన వార్డు అధికారులకు డివిజన్లు, వార్డులు అప్పగించారు. తక్కువ ఆస్తి పన్ను కడుతున్న వారి జాబితా తీసుకొని మళ్లీ కొలుస్తున్నారు.కరీంనగర్ జిల్లాలో మరో కార్యక్రమం మొదలైంది. అంతక ముందే ఇది ప్రారంభం కాగా.. మధ్యలో ఆగిపోయింది. మళ్లీ దానిని ప్రారంభించారు. అదేంటంటే.. ఇళ్లకు కొలతలు తీసుకోవడం. వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ నగరపాలక సంస్థతో పాటు మున్సిపాలిటీలలోని ఇళ్లను కొలిచే పని మొదలైంది. రెండు సంవత్సరాల క్రితం భువన్ యాప్‌తో సర్వే చేశారు. అప్పుడు 75 శాతం ఇళ్లను లెక్కించారు. 2018లో కొన్ని గ్రామాలు నగరంలో కలిశాయి. దీంతో కొత్త భవనాలు చాలా పెరిగాయి. వాటికి సరిగ్గా పన్ను కట్టడం లేదు. కొందరు అదనపు అంతస్తులు కట్టుకున్నారు. కొన్ని ఇళ్లను ఆస్తి పన్ను పరిధిలోకి తీసుకురాలేదు. చాలామంది అక్రమంగా నిర్మాణాలు చేశారు. ఆన్‌లైన్‌లో ఇంటి నంబర్లు తీసుకోవడంతో కొలతల్లో తేడాలు వస్తున్నాయి. అందుకే ఇప్పుడు మళ్లీ కొలుస్తున్నారు.నగరంలో.. పురపాలికల్లో భువన్ యాప్ ద్వారా ఇళ్ల ఫోటోలు, కొలతలు తీసుకున్నారు. వాటిని అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా ఇంటర్నెట్‌లో నమోదు చేశారు. వీటన్నింటికీ ఆస్తి పన్నును లెక్కిస్తున్నారు. ఆస్తి పన్ను సర్దుబాటు చేయాల్సి ఉంది. కానీ.. దాన్ని ఇంకా పూర్తి చేయలేదు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి పెంచిన పన్నుతో నోటీసులు వచ్చే అవకాశం ఉంది.ఆస్తి పన్నులో తేడాలు ఉండటంతో ఇంటింటికి సర్వే చేస్తున్నారు. అదనపు నిర్మాణాలు ఉంటే నోటీసులు ఇస్తున్నారు. కొత్తగా వచ్చిన వార్డు అధికారులకు డివిజన్లు, వార్డులు అప్పగించారు. తక్కువ ఆస్తి పన్ను కడుతున్న వారి జాబితా తీసుకొని మళ్లీ కొలుస్తున్నారు. ముఖ్యంగా అదనంగా అంతస్తులు కట్టుకున్న వారిని.. అక్రమ నిర్మాణాలు చేసిన వారిని వదిలిపెట్టడం లేదు.

ఒత్తిడి తెస్తున్నారు..

భువన్ యాప్‌తో పాటు అదనపు నిర్మాణాలకు కొలతలు ఇష్టానుసారంగా చేస్తున్నారు. దీనివల్ల పన్నుల భారం ఎక్కువ అవుతోంది. దీంతో ఇంటి యజమానులు కంగారు పడుతున్నారు. కొందరికి ఎలాంటి కొలతలు తీసుకోకుండానే ఎక్కువ ఆస్తి పన్ను కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు. ఒకానొక సమయంలో నల్లా కనెక్షన్ కూడా తీసేశారు. దీనిపై అభ్యంతరాలు చెప్పుకునే అవకాశం ఇవ్వకుండా దాటవేశారని ప్రజలు కోపంగా ఉన్నారు. అయితే.. ప్రస్తుతం ఆస్తిపన్ను అధికంగా వస్తుందనే ఫిర్యాదుల మేరకు తిరిగి కొలతలు చేపట్టి ఆస్తిపన్ను రాబట్టుకోవాలని నిర్ణయించినట్లు అధికారులు పేర్కొన్నారు. అంటే ఆస్తి పన్ను ఎక్కువగా వస్తుందని ఫిర్యాదులు వస్తున్నాయి. అందుకే మళ్లీ కొలతలు తీసి ఆస్తి పన్ను వసూలు చేయాలని భావిస్తున్నారు.

ఇళ్ల వివరాలు ఇలా..

కరీంనగర్ మున్సిపాలిటీలో ఇళ్ల సంఖ్య 86,815 ఉండగా.. జమ్మికుంట మున్సిపాలిటీలో 12,607 ఉన్నాయి. అంతే కాకుండా.. హుజూరాబాద్ మున్సిపాలిటీలో 8,917 ఇళ్లు ఉండగా.. చొప్పదండి మున్సిపాలిటీలో 4,235 ఇళ్లు ఉన్నాయి. వీటికి అంతకముందు కొలతలు తీసుకున్న ఇళ్లను మినహాయించి.. మిగతా ఇళ్లకు కొలతలు తీసుకోనున్నారు.

# రైల్వే ప్రయాణికులకు బిగ్ అలర్ట్..

హైదరాబాద్: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. దక్షిణ మధ్య రైల్వే కొన్ని రైళ్లను చర్లపల్లి, కాచిగూడ, హైదరాబాద్, మల్కాజిగిరి స్టేషన్లకు మళ్లిస్తోంది. చర్లపల్లి-దానాపూర్ మధ్య 26 ప్రత్యేక రైళ్లు వేసవికాలంలో నడవనున్నాయి. ఈ నెల మొదటి వారం నుంచి జూన్ 29 వరకు ప్రయాణికుల అవసరానికి అనుగుణంగా నడుస్తాయి. మొత్తం 10 రైళ్లను చర్లపల్లి, కాచిగూడ, హైదరాబాద్, మల్కాజిగిరి స్టేషన్లకు మారుస్తున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కేంద్రం రైల్వే అభివృద్ధి దిశగా 'అమృత్ భారత్' పథకాన్ని తీసుకువచ్చింది. ఇందులో దేశ వ్యాప్తంగా 1,275 స్టేషన్లను అప్ గ్రేడ్ చేయనుంది. దీనిలో భాగంగానే.. తెలుగు రాష్ట్రాల్లో 117 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తోంది. తెలంగాణలో 40 రైల్వే స్టేషన్లను అమృత్ స్టేషన్స్ స్కీమ్ లో భాగంగా రూ. 1,992 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లతో పాటు.. హైదరాబాద్, ఆదిలాబాద్, బాసర, బేగంపేట, భద్రాచలం రోడ్, ఖమ్మం తదితర స్టేషన్లు ఉన్నాయి.వీటిలో అత్యధికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు రూ.715 కోట్లు, హైదరాబాద్ కు రూ.237 కోట్లు కేటాయించారు. రైల్వే స్టేషన్లకు రవాణా సౌకర్యాలు మెరుగుపరచడంతో పాటు వెయిటింగ్ రూమ్స్, టాయిలెట్స్, అవసరమైన లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఉచిత వైఫై సౌకర్యంతో పాటు చుట్టుపక్కల నగర ప్రాంతాలతో స్టేషన్లను అనుసంధానించే పనులు చేపడతారు. అయితే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రస్తుతం ఈ పనులు జరుగుతున్నాయి. దీని కారణంగా దక్షిణ మధ్య రైల్వే (%జూజ=%) కొన్ని రైళ్లను వేరే స్టేషన్లకు మళ్లిస్తోంది. మొత్తం 10 రైళ్లను చర్లపల్లి, కాచిగూడ, హైదరాబాద్, మల్కాజిగిరి స్టేషన్లకు మారుస్తున్నారు.మచిలీపట్నం-షిరిడీ-మచిలీపట్నం (17207/17208) ఏప్రిల్ 22 నుంచి మళ్లించారు. కినాడ-షిరిడి-కాకినాడ (17205/17206) ఏప్రిల్ 23 నుంచి మళ్లించారు. వాస్కో డా గామా-జాసిదిహ్-వాస్కో డా గామా (17321/17322) మే 9 నుండి మళ్లించబడింది. విశాఖపట్నం-సాయి నగర్ షిరిడీ-విశాఖపట్నం (18503/18504) ఏప్రిల్ 24 నుంచి మళ్లించారు. నరసపూర్-నాగర్సోల్-నరసపూర్ (12787/12788) ఏప్రిల్ 25 నుంచి మళ్లించారు. సంబల్పూర్-నాందేడ్ (20809/20810) ఏప్రిల్ 25 నుండి మళ్లించబడింది. విశాఖపట్నం-నాందేడ్-విశాఖపట్నం (20811/20812): ఏప్రిల్ 26 నుంచి , నరసపూర్-నాగర్సోల్-నరసపూర్ (17231/17232): ఏప్రిల్ 28 నుండి మళ్లించారు. వాటితో పాటు.. చర్లపల్లి-దానాపూర్ ట్రైన్ కూడా ఉంది.ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని చర్లపల్లి-దానాపూర్ మధ్య 26 ప్రత్యేక రైళ్లను కూడా నడుపుతున్నారు. అయితే ఈ రైళ్లు వెళ్లే మార్గంలో స్టాపులు మారవు. యధాతథంగా ఏ ప్రదేశాల్లో ఆగుతాయో.. అక్కడే ఆగనున్నాయి. స్టాపేజ్ విషయంలో ప్రయాణికులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎస్‌సీఆర్ సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు. వేసవి సెలవుల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని చర్లపల్లి-దానాపూర్ మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు.ఈ నెల మొదటి వారం నుంచి జూన్ చివరి వారం వరకు 26 రైళ్లు నడుస్తాయి. దానాపూర్-చర్లపల్లి-దానాపూర్ (03225-03226) రైలు ఏప్రిల్ 3 నుంచి జూన్ 29 వరకు 26 సార్లు తిరుగుతుంది. ఈ రైళ్లు ఆరా, బుక్సర్, పండిట్ డిడి ఉపాధ్యాయ, ప్రయాగ్‌రాజ్ ఛెకి, మణిక్‌పూర్, సత్న, జబల్‌పూర్, ఇటార్సి, నాగ్‌పూర్, బల్లార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్, బెల్లంపల్లి, రామగుండం, పెద్దపల్లి, కాజీపేట స్టేషన్లలో ఆగుతాయి.

# ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం.. అదే బ్లాక్‌లో డిప్యూటీ సీఎం పవన్ సహా మంత్రుల పేషీలు




అమరావతి : అమరావతిలో ఉన్న ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. రెండో బ్లాక్‌లో బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే ఎస్పీఎఫ్ సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సచివాలయంలోని రెండో బ్లాక్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా మంత్రులు పయ్యావుల కేశవ్, అనిత, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ పేషీలు ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో అగ్ని ప్రమాదం కలకలం రేపింది. అమరావతిలో సెక్రటేరియెట్ రెండో బ్లాక్‌లో మంటలు చెలరేగాయి. అక్కడ బ్యాటరీలు ఉండే ప్రాంతంలో ప్రమాదం జరిగింది.. మంటల్ని గమనించిన ఎస్పీఎఫ్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు వెంటనే స్పందించి అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ అగ్నిప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందా లేక కుట్ర కోణం ఉందా అని పోలీసులు ఆరా తీస్తున్నారు. అగ్ని ప్రమాదం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది.అయితే రెండో బ్లాక్‌లోని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, టూరిజం మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, హెూం మంత్రి వంగలపూడి అనిత పేషీలు ఉన్నాయి. అయితే.. తెల్లవారుజామున ప్రమాదం జరిగింది కాబట్టి, ఆ సమయంలో సిబ్బంది ఎవరూ కార్యాలయాల్లో లేరు. ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు చెబుతున్నారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాల కోసం అధికారులు ఆరా తీస్తున్నారు. సచివాలయంలోని రెండో బ్లాక్‌లో జరిగిన అగ్ని ప్రమాదంపై హెూంమంత్రి అనిత ఆరా తీశారు. ఫైర్ సిబ్బంది అప్రమత్తమై మంటలను ఆర్పినట్లు పోలీస్ ఉన్నతాధికారులు హెూం మంత్రికి వెల్లడించారు. బ్యాటరీలు ఉండే ప్రాంతంలో ప్రమాదం జరిగినట్లు వివరించారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి ప్రమాదానికి గల కారణాలను తేల్చాలని సంబంధిత అధికారులను హెూంమంత్రి ఆదేశించారు. ఈ అగ్నిప్రమాద ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ నెల 14న ఆర్థిక సంఘం రాక ఏపీలో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం 16వ ఆర్థిక సంఘం ఈ నెల 14న రానుంది. 16న ముఖ్యమంత్రి చంద్రబాబుతో సభ్యులు సమావేశమవుతారు. సీఎం వారికి రాష్ట్రం పరిస్థితిని వివరించి తగిన ఆర్థిక సాయం చేయాల్సిందిగా కోరనున్నారు. దీనికి సన్నాహకంగా రాష్ట్ర ఆర్థికశాఖ అధికారులతో గురువారం సాయంత్రం సీఎం సమావేశమయ్యారు. ఆర్థిక సంఘానికి ఏయే అంశాలు నివేదించాలనే అంశాలపై చర్చించారు. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.అలాగే రాజధాని అమరావతి నిర్మాణానికి విరాళం అందింది. ఈ మేరకు ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ కేవీ రామకృష్ణ, ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అనురాధ రూ.4.5 లక్షల విరాళాన్ని రాజధాని కోసం అందజేశారు. వారిద్దరూ గురువారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడ్ని కలిసి చెక్కు అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ దంపతులకు సీఎం అభినందనలు తెలిపారు.

# జగన్ డబుల్ గేమ్ ప్రచారం..! వైసీపీ క్లారిటీ ఇదే..!



అమరావతి :ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం అంతకంతకూ పెరుగుతోంది. ఇదే క్రమంలో నిన్న ఓ అంశానికి సంబంధించి ఇలాగే తీవ్ర ప్రచారం జరిగింది. వైసీపీ అధినేత జగన్ డబుల్ గేమ్ ఆడుతున్నారనేది ఆ ప్రచారం సారాంశం. దీనిపై వైసీపీ ఇవాళ క్లారిటీ ఇచ్చింది. అసలేం జరిగిందో వివరిస్తూ సాక్ష్యాన్ని సైతం బయటపెట్టింది.అసలు విషయానికొస్తే.. కేంద్రం వివాదాస్పద వక్ఫ్ చట్ట సవరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టింది. తొలుత లోక్ సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకున్న కేంద్రం.. ఆ తర్వాత తాజాగా రాజ్యసభలోనూ దీన్ని ఆమోదించుకుంది. అయితే లోక్ సభలో ఈ బిల్లుకు వ్యతిరేకంగా తమ ఎంపీలకు విప్ జారీ చేసి ఓటు వేసిన వైసీపీ.. రాజ్యసభకు వచ్చే సరికి మాత్రం విప్ జారీ చేయలేదన్న ప్రచారాన్ని కూటమి పార్టీల సానుభూతిపరులు సోషల్ మీడియాలో తీవ్రంగా చేసారు. జగన్ డబుల్ గేమ్ అంటూ విమర్శలు ఎక్కుపెట్టారు.దీంతో వైసీపీ ఇవాళ దీనిపై క్లారిటీ ఇచ్చింది. రాజ్యసభలో తమ ఎంపీలకు పార్టీ పార్లమెంటరీ నేత వైవీ సుబ్బారెడ్డి జారీ చేసిన విప్ ను బయటపెట్టింది. ఇందులో కేంద్రం తెస్తున్న వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాజ్యసభలో స్పందించాలని, ఓటింగ్ వేయాలని పార్టీ ఎంపీలను వైవీ సుబ్బారెడ్డి కోరారు. దీంతో వైసీపీ రాజ్యసభ ఎంపీలకు విప్ జారీ చేయలేదన్న ప్రచారానికి చెక్ పడినట్లయింది.2025 వక్ఫ్ సవరణ బిల్లుకు సంబంధించి తమ పార్టీ రాజ్యసభ సభ్యులకు విప్ జారీ చేయలేదని ఒక వర్గం మీడియా, కొన్ని సోషల్ మీడియా హ్యాండిల్స్ వ్యాపింపజేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తోందని వైసీపీ ఓ ప్రకటనలో తెలిపింది. రాజ్యసభ సభ్యులందరూ సభలో హాజరు కావాలని, వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని ఆదేశిస్తూ వైసీపీ పార్లమెంటరీ పార్టీ స్పష్టమైన, అధికారిక విప్ జారీ చేసిందని స్పష్టం చేసింది.ప్రజలను తప్పుదారి పట్టించడానికి లేదా వాస్తవాలను వక్రీకరించడానికి చేసే ప్రయత్నాల వెనుక రాజకీయం ఉందని, దీన్ని ఖండిస్తున్నట్లు వైసీపీ తెలిపింది. వైసీపీ లౌకిక విలువలకు తన అచంచలమైన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని తెలిపిరి. అలాగే నిరాధారమైన ఊహాగానాలను ప్రసారం చేసే ముందు వాస్తవాలను ధృవీకరించాలని మీడియా సంస్థల్ని కోరింది.

# ఏపీకి రూ.1.35 లక్షల కోట్లతో భారీ పరిశ్రమ.. ఆ జిల్లా రూపురేఖలు మారతాయి, కీలక నిర్ణయం



అమరావతి : రాష్ట్ర మంత్రిమండలి భారతదేశంలో పారిశ్రామిక అభివృద్ధి మరియు ఉపాధి కల్పనకు కట్టుబడిందని ప్రాజెక్ట్ సమీక్షించింది. విశాఖపట్నం సమీపంలో 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి కర్మాగారం ఏర్పాటు చేస్తున్న మిట్టాల్ నిప్పాన్ స్టీల్ లిమిటెడ్. మొదటి దశ 2029 ముగింపుకు, రెండవ దశ 2033కు పూర్తవుతుంది. ఓడగండి నిర్మాణంలోనూ భారీ పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి రాబోతోంది.. విశాఖ దగ్గర మెస్సర్స్ ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ స్టీల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నారు. మొత్తం రూ.1,35,000 కోట్లతో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించనున్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ఉక్కు కర్మాగారానికి కావలసిన పోర్టును కూడా వారే నిర్మించుకునేందుకు అనుమతి ఇచ్చింది. విశాఖపట్నం దగ్గర 17.8 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే స్టీల్ ప్లాంట్‌ను రెండు దశల్లో నిర్మిస్తుంది. ఈ కర్మాగారం కోసం డీఎల్ పురం దగ్గర 2.9 కి.మీ మేర వాటర్ ఫ్రంట్‌తో పోర్టును ఏర్పాటు చేస్తారు. కాకినాడ గేట్ వే ప్రైవేట్ లిమిటెడ్ పోర్టుతో చేసుకున్న ఒప్పందంలో కొన్ని మార్పులు చేశారు.నిప్పాన్ ఉక్కు కర్మాగారం, పోర్టు నిర్మాణం ఒకేసారి జరుగుతాయన్నారు మంత్రి పార్థసారథి . మొదటి దశలో రూ.55,964 కోట్లతో 7.3 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తారని.. ఇది 2029 జనవరి నాటికి పూర్తవుతుంది అన్నా. దీని ద్వారా 20 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని.. పోర్టు మొదటి దశ కూడా అప్పటికి పూర్తవుతుంది అన్నారు. దీని ద్వారా 20.5 మిలియన్ టన్నుల కార్గో రవాణా చేయవచ్చుని.. దీనికోసం రూ.5,816 కోట్లు ఖర్చు చేస్తారు.. వెయ్యి మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.మెస్సర్స్ ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ స్టీల్ ఫ్యాక్టరీ రెండవ దశలో 10.5 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తారు. దీని కోసం రూ.80 వేల కోట్లు పెట్టుబడి పెడతారు. ఇది 2033 నాటికి పూర్తవుతుంది. దీని ద్వారా 35 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. పోర్టు రెండవ దశ కోసం రూ.5,382 కోట్లు ఖర్చు చేస్తారు. దీని ద్వారా 5 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఈ పోర్టును నిప్పాన్ సంస్థే నిర్మిస్తుంది. అన్ని అనుమతులు త్వరగా వచ్చేలా ప్రభుత్వం అవసరమైన సహాయం అందించనుంది.

# భర్త దాడిలో డ్యాన్సర్ మృతి..



అమరావతి : భర్త దాడి చేశాడు.. భార్య తల పోల్‌కు తగిలి గాయాలపాలై ప్రాణాలు కోల్పోయింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. అయితే.. ఎక్కడైనా భర్త దాడిలో భార్య ప్రాణాలు కోల్పోతే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తారు.. కానీ ఇక్కడ మాత్రం స్టోరీ డిఫరెంట్. భర్తకు పడే శిక్ష తగ్గించి న్యాయం చేయాలని కోరుతున్నారు కుటుంబ సభ్యులు, సహచరులు.. విశాఖలో జరిగిన ఈ ఘటన అందర్నీ ఆలోచింపజేస్తోంది. విశాఖలో ఇద్దరు డాన్సర్లు.. బంగారు రాజు, రమాదేవి..! ఇద్దరూ స్టేజ్ షోలు చేస్తుంటారు.. ప్రేమించుకున్నారు.. పెళ్లి కూడా చేసుకున్నారు.. అన్యోన్య దాంపత్యం వారిది. వాళ్లకు ముద్దులొలికే ఇద్దరు పిల్లలు. కానీ మనస్పర్థలతో క్షణికావేశం ఆ దాంపత్య జీవితంలో తీవ్ర విషాదాన్ని నింపింది. క్షణికావేషంలో భర్త దాడి చేయడంతో.. తల పక్కనే ఉన్న పోల్కు తగిలి భార్య ఆసుపత్రిపాలైంది. చివరకు ప్రాణాలు కోల్పోయింది.మాధవదారకు చెందిన అలమండ బంగార్రాజు, అల్లిపురానికి చెందిన రమాదేవి డాన్సర్లు. గత ఏడేళ్లుగా అదే వృత్తిలో కొనసాగుతున్నారు. డ్యాన్సర్ వృత్తి వారి జీవనాధారం. ఇద్దరూ ప్రేమించుకొని ఐదేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. మాధవధారలో కాపురం పెట్టారు. వీరికి ఇద్దరు పిల్లలు. అన్యోన్యంగా ఉండే జీవితంలో కాస్త మనస్పర్థలు ఏర్పడ్డాయి. దీంతో రమాదేవి పుట్టింటికి వెళ్ళిపోయింది. మార్చి 30 న బంగారు రాజు అక్కడికి వెళ్లి తనతో పాటు రమ్మన్నాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులకు ఫిర్యాదు చేస్తానని రమాదేవి బయలుదేరింది. ఆమెను అడ్డగించే క్రమంలో భర్తతో వాగ్వాదం చోటు చేసుకుంది. కోపంతో రమాదేవి ముఖంపై కొట్టాడు బంగార్రాజు. కిందపడిన రమాదేవి పక్కనే ఉన్న పోల్‌కు తల తగిలింది. హుటా హుటిన ఆమెను ఆసుపత్రికి తరలించారు. అక్కడ రెండు రోజులపాటు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది రమాదేవి.మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మార్చురికి తరలించారు. అక్కడికి కుటుంబ సభ్యులు, రమాదేవి సహచరులు, డ్యాన్సర్లు భారీగా చేరుకున్నారు. ఎక్కడైనా భర్త దాడిలో భార్య ప్రాణాలు కోల్పోతే నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తారు. కానీ ఇక్కడ మాత్రం.. భర్త బంగారు రాజుకు శిక్ష తగ్గించాలని వేడుకుంటున్నారు కుటుంబ సభ్యులు సహచరులు. ఎందుకంటే ఇద్దరూ అన్యోన్య దాంపత్యంలో.. క్షణికావేశంలో ఘటన జరిగిందే తప్ప.. కావాలని బంగార్రాజు రమాదేవి ప్రాణాలు తీయలేదని అంటున్నారు. అంతేకాదు.. తల్లి రమాదేవి ప్రాణాలు కోల్పోయింది, ఇప్పుడు భర్త బంగార్రాజుకు శిక్ష పడితే మరి ఇద్దరు పిల్లల పరిస్థితి ఏంటి అనేది వాళ్ళ ఆవేదన. ఆర్థికంగా అంతా కలిసి పిల్లలను ఆదుకుంటాం. కానీ తల్లి లేని లోటు తండ్రి దూరమైన ఆప్యాయత ఎలా తీర్చగలమని ఆవేదన చెందుతున్నారు. ఫిర్యాదు కూడా ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు.దీంతో ఈ కేసులో ఏం చేయాలో తెలియక పోలీసులు సంశయంలో పడ్డారు. చట్టం ప్రకారం కేసు నమోదు చేసి పోలీసులు ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించిన పోలీసులు బంధువులకు అప్పగించారు. ఈ కేసులో నిందితుడైన రమాదేవి భర్త బంగార్రాజును అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. మా పని మేం చేస్తాం.. కోర్టులో తేల్చుకోవాలని అంటున్నారు పోలీసులు.. దీంతో ఈ కేసు చర్చనీయాంశంగా మారింది.

# నిమ్మ తోట దగ్గర అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు.. ఆపి చెక్ చేయగా.. ఒర్నాయనో..



అమరావతి : మన్యంలో గంజాయి సాగుపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రత్యేక దృష్టి సారించి గంజాయి సాగు లేకుండా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే డ్రోన్లు ఉపయోగించి గంజాయి సాగును ధ్వంసం చేస్తున్నారు. అయితే మన్యంలో సాగుదార్లను ఉక్కిరి బిక్కిరి చేస్తుండటంతో సాగు తగ్గిపోయింది. ఈ నేపథ్యంలోనే మైదాన ప్రాంతాల్లో సాగు మొదలవుతున్నట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. ఏడాది కాలంలో సత్తెనపల్లి నియోజకవర్గంలో రెండు సార్లు గంజాయి సాగును ధ్వంసం చేయడం కలకలం రేపింది. పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం మొక్కపాడులో సాంబయ్య అనే రైతు ఎకరన్నర విస్తీర్ణంలో నిమ్మ తోట సాగు చేస్తున్నారు. అయితే, రెండు రోజులు క్రితం నిమ్మ తోటలో నుంచి పచ్చి ఆకును కోసి బ్యాగ్ లో సర్దుకొని ఇద్దరు యువకులు బయటకు వచ్చారు. అయితే అదే సమయంలో అక్కడ పోలీసులు ప్రత్యక్షమై ఆ ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. యువకులను అదుపులోకి తీసుకోవడంపై గ్రామంలో పెద్ద చర్చే నడిచింది. గ్రామస్థులు ఎందుకు అదుపులోకి తీసుకున్నారో తెలిసాక ఆశ్చర్యపోతున్నారు. సాంబయ్య నిమ్మ తోటలో నిమ్మ మొక్కల మధ్యలో గంజాయి మొక్కలను పెంచారు. అవి బాగా ఏపుగా పెరగడంతో ఆకులను కట్ చేసి హైదరాబాద్ తీసుకెళ్లి విక్రయించాలని ప్లాన్ చేశారు.. ఈ ఉద్దేశంతోనే పచ్చి ఆకును కోసి తీసుకెల్తుండగా పోలీసులు ముందస్తు సమాచారంతో అదుపులోకి తీసుకున్నారు.ఇదే తరహాలో అచ్చంపేట రోడ్డులో ప్రత్తి మొక్కల మధ్య గంజాయి సాగు చేస్తుండగా.. పోలీసులు దాడి చేసి మొక్కలను ధ్వంసం చేశారు. ఈ రెండు ఘటనలు ఏడాది కాలంలోనే చోటు చేసుకున్నాయి. వీటితో పాటు కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో మాచర్ల అన్నా క్యాంటిన్ వద్ద కూడా గంజాయి మొక్క ప్రత్యక్షం కావడం కలకలం రేపింది.అయితే గత ప్రభుత్వం అన్నా క్యాంటిన్లను పట్టించుకోకపోవడంతో అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఈ నేపథ్యంలోనే గంజాయి సేవించే వారి వలన అక్కడ గంజాయి మొక్క మొలిచినట్లు ప్రచారం జరిగింది.ఇలా.. ఇటువంటి ఘటనలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో పోలీసులు అప్రమత్తమవుతున్నారు. మన్యంలో ఉక్కుపాదం మోపడంతోనే మైదాన ప్రాంతాల్లో గంజాయి సాగు చేస్తున్నారా అన్న అనుమానాలు బలపడుతున్నాయి.దీంతో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఇంటిలిజెన్స్ వ్యవస్థను బలోపేతం చేసుకొని ఈగల్ విభాగం ద్వారా గంజాయి సాగును తుద ముట్టించేందుకు కఠిన చర్యలు చేపట్టారు.

# ఆ గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ చిత్రపటానికి పాలాభిషేకం.. ఎందుకో తెల్సా..?

నంద్యాల : జిల్లా నందికొట్కూరు మండలంలో కొణిదెల అనే చిన్న గ్రామం ఉంది. 2019 ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చిన పవన్ కళ్యాణ్‌ను తన ఇంటి పేరు గల కొణిదెల గ్రామం బాగా ఆకర్షించింది. కొణిదెల గ్రామానికి వెళ్లిన పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం పలికారు గ్రామస్తులు. గ్రామ సమస్యల గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకుని ఎన్నికలలో విజయం సాధిస్తే కొనిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటామని గ్రామస్తులకు పవన్ కళ్యాణ్ మాట ఇచ్చారు. 2024 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా పదవి స్వీకరించిన తర్వాత ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించారు పవన్. అనూహ్యంగా ఆ గ్రామానికి వరం ఇచ్చారు.కర్నూలు-పూడిచర్లలో ఫాం పాండ్స్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న పవన్.. కొణిదెల గ్రామం గురించి ప్రస్తావిస్తూ.. నందికొట్కూరు ఎమ్మెల్యే కొణిదెల గ్రామం గురించి చెప్పారని తెలిపారు. ఆ గ్రామ అభివృద్ధి గురించి కోరగా, దత్తత తీసుకుని ట్రస్ట్ ద్వారా 50 లక్షల రూపాయలు గ్రామాభివృద్ధికి కేటాయిస్తున్నానని ప్రకటించారు. అలాగే అధికారులతో మాట్లాడి గ్రామానికి పథకాలు వచ్చేలా చేస్తానన్నారు. ఎమ్మెల్యే గిత్త జయసూర్యతో మాట్లాడి ఆ గ్రామానికి కావాల్సిన పనులు అన్ని చేసి పెడతాను. పనులు చేసి తర్వాత కొణిదెల గ్రామానికి వస్తానని పవన్ వ్యాఖ్యానించడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. దీంతో కొణిదెల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ పవన్ కళ్యాణ్‌కు కొణిదెల గ్రామం గురించి గుర్తు చేసినందుకు గాను, 50 లక్షల రూపాయలు గ్రామ అభివృద్ధికి వచ్చేలా కృషి చేసినందుకు ఎమ్మెల్యే గిత్త జయసూర్యను సత్కరించి తమ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.తన ఇంటి పేరు ఉన్న గ్రామాన్ని దత్తత తీసుకోవడం గ్రామ అభివృద్ధికి మాట ఇవ్వడంతో ఫ్యాన్స్, జనసైనికులు పవన్ కళ్యాణ్‌ను అభినందిస్తున్నారు. ఇప్పుడు కొనిదెల బ్రాండ్ రాయలసీమ లోనూ, రాష్ట్రంలోనూ హాట్ టాపిక్‌గా



మారింది. వాస్తవానికి కొనిదెల గ్రామానికి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు ఎలాంటి సంబంధం లేదు. నందికొట్కూరు నియోజకవర్గంలో కొణిదెల అనే గ్రామం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా చాలా చైతన్యవంతమైన గ్రామం. అన్ని పార్టీలకు చెందిన ఇక్కడి కుటుంబాలు, నేతలు దశాబ్దాలుగా రాజకీయంగా, ఆర్థికంగా రాణిస్తూ ప్రజాసేవలో తరిస్తున్నారు. కాకపోతే గ్రామం పేరు.. పవన్ కళ్యాణ్ ఇంటి పేరు ఒకటే కావడంతో కొంత ప్రాధాన్యత పెరిగింది. అంతకుమించి వేరే ప్రత్యేకత లేదు.

# వాసుదేవ రెడ్డి రిలీవ్ వెనుక- మద్యం స్కాం విచారణ వేళ..!





అమరావతి : ఏపీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మద్యం స్కాం విచారణ వేళ అనేక ఆసక్తి కర అంశాలు తెర మీదకు వస్తున్నాయి. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా .. కోర్టు తిరస్కరించింది. ఈ కేసులో కీలకంగా వినిపిస్తున్న కసరెడ్డి సైతం కోర్టులో పిటీషన్ దాఖలు చేసారు. కాగా, మద్యం స్కాంలో ప్రధాన నింది తొడిగా ప్రచారం జరిగిన రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డిని రాష్ట్రప్రభుత్వం రిలీవ్ చేసింది. ఇప్పుడు ఈ నిర్ణయం ఆసక్తి కరంగా మారుతోంది.

ప్రభుత్వ ఉత్తర్వులు

మద్యం స్కాం విచారణ వేళ ఆ కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా ఉన్న రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డిని రాష్ట్రప్రభుత్వం తన మాతృశాఖయిన రైల్వే శాఖకు తిప్పి పంపింది. ఆయన్ను తక్షణమే రిలీవ్ చేస్తున్నట్లు పేర్కొంటూ ఉత్తర్వులు జారీచేశారు. జగన్ సీఎం అయిన తరువాత 2019లో ఆగస్టులో వాసుదేవరెడ్డి రైల్వే శాఖ నుంచి రాష్ట్రానికి డిప్యుటేషన్‌పై వచ్చారు. గత ఏడాది ఆగస్టులో ఆయన డిప్యుటేషన్ కాలపరిమితి ముగిసింది. కానీ ఆయనపై మద్యం అక్రమాల ఆరోపణలు రావడంతో రాష్ట్రప్రభుత్వం రిలీవ్ చేయలేదు. ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు రైల్వే శాఖ ఆయన డిప్యుటేషన్‌ను ఈ ఏడాది ఫిబ్రవరి 25 వరకు పొడిగించింది. ఆ గడువు కూడా ముగియడంతో రాష్ట్రప్రభుత్వం ఆయన్ను తిరిగి మాతృశాఖకు పంపుతూ నిర్ణయించింది.

విచారణ వేళ

మద్యం స్కాం విచారణ సమయంలో వాసుదేవ రెడ్డి పలు కీలక అంశాలు వెల్లడించినట్లు కూటమి లో ప్రచారం జరిగింది. మద్యం కుంభకోణంలో పాత్రధారి వాసుదేవ రెడ్డి అని నిర్ధారణకు సీఐడీ అధికారులు వచ్చారు. డిస్టిలరీల నుంచి మద్యం కొనుగోలు, ధరలు నిర్ధారణ వంటి అంశాల్లో వాసు దేవ రెడ్డిది కీలకపాత్ర ఉందని అధికారులు స్పష్టం చేశారు. కమీషన్ల కోసం ధరలు పెంచారని కొంతమంది అధికారులు చెబుతున్నారు. ఆ కమీషన్లు నేరుగా వైసీపీ పెద్దలకు అందాయని సీఐడీ అధికారుల విచారణలో తేలినట్లు సమాచారం. ఎన్నికల సమయంలో ఈసీ వేటు వేసింది. ఎన్నిక ల సంబంధిత విధుల్లో నియమించవద్దని స్పష్టం చేసింది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మద్యం ఆరోపణల పై విచారణ ఎదుర్కొన్నారు.

రిలీవ్ చేయటంతో

మద్యం కేసులో వైసీపీ ముఖ్యులు పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. వైసీపీ మాజీ ముఖ్య నేత సాయిరెడ్డి సైతం ఈ కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంతా కర్మ, కర్త, క్రియగా పేర్కొన్నారు. కాగా, తాజాగా ఎంపీ మిథున్ రెడ్డి ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసారు. మిథున్ ను నిందితుడుగా చేర్చలేదనే వాదనలతో ముందస్తు బెయిల్ పిటీషన్ ను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఇక, కసిరెడ్డి సైతం తాజాగా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించినట్లుగా తెలుస్తోంది. ఈ సమయంలో ఇప్పుడు వాసుదేవ రెడ్డిని రిలీవ్ చేయటంతో రానున్న రోజుల్లో ఈ కేసు లో చోటు చేసుకునే పరిణామాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

# సర్జరీ తరువాత కొడాలి నాని, మరోసారి - డాక్టర్ల బిగ్ అప్డేట్..!

అమరావతి : మాజీ మంత్రి కొడాలి నాని ఆరోగ్యం పై వైద్యులు కీలక అంశాలను వెల్లడించారు. నానికి గుండె శస్త్ర చికిత్స విజయవంతం అయింది. ముంబైలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్ లో చీఫ్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండే నేతృత్వంలో దాదాపు 8 గంటల పాటు బైపాస్ సర్జరీ నిర్వహించారు. సర్జరీ తరువాత కొడాలి నాని క్రమేణా కోలుకుంటున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నట్లు వెల్లడించారు. మాజీ సీఎం జగన్ వైద్యులతో మాట్లాడారు. ఇదే సమయంలో వైద్యులు నాని ఆరోగ్యం.. ఆస్పత్రి చికిత్స గురించి కీలక సూచనలు చేసారు.



**నాని హెల్త్ అప్డేట్** : గుండె ఆపరేషన్ తరువాత కొడాలి నాని ఆరోగ్యం నిలకడగా ఉంది. గుండె సంబంధిత సమస్యల తో హైదరాబాద్ లో ఏఐజీతో చికిత్స తీసుకున్న నాని.. అక్కడ వచ్చిన సూచనల మేరకు వెంటనే ముంబాయిలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్ కు వెళ్లాలని డిసైడ్ అయ్యారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో ముంబాయికి తరలించారు. ఈ నెల 2వ తేదీన ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్ లో చీఫ్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండే నేతృత్వంలో దాదాపు 8 గంటల పాటు బైపాస్ సర్జరీ నిర్వ హించారు. గుండెలో మూడు రక్త నాళాలు పూడికల కారణంగా బైపాస్ నిర్వహించినట్లు వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఐసీయూలోనే నాని చికిత్స తీసుకుంటున్నారు. కుటుంబ సభ్యులతోనూ మాట్లాడుతున్నారు.

**ఆస్పత్రిలోనే ఉండాలి** : కాగా, ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణ లో ఉన్న నాని ఆరోగ్య పరిస్థితి పైన మాజీ సీఎం జగన్ నిరంత రం ఆరా తీస్తున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నారు. ప్రస్తుతం నాని వేగంగా కోలుకుం టున్నారని.. అవయవాలు బాగా స్పందిస్తున్నాయని వైద్యులు వెల్లడించారు. ఇదే సమయంలో వైద్యులు మరో కీలక సూచన చేసారు. నానికి మరో నెల రోజుల పాటు ఇదే ఆస్పత్రిలో చికిత్స అవసరమని సూచించారు. ఆస్పత్రిలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ.. అవస రమైన పరీక్షలు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇందుకు కుటుంబ సభ్యులు అంగీకరించారు. గుండె సర్జరీ తరువాత శరీరం లో వస్తున్న మార్పులు.. ఇతర ఆరోగ్య సమస్యలను గుర్తిస్తూ అవసరానికి అనుగుణంగా చికిత్స చేయాల్సి ఉంటు oదని వైద్యులు వివరించినట్లు తెలుస్తోంది.

నెల తరువాతనే : అయితే, నానికి చేసిన సర్జరీ సక్సెస్ కావటం పైన వైసీపీ నేతలు.. నాని అనుచరులు సంతోషం తో ఉన్నారు. నెల రోజుల పాటు నాని ఆస్పత్రిలోనే ఉన్నా.. పూర్తిగా కోలుకొని తిరిగి రాజకీయంగా యాక్టి వ్ కావాలని కోరుకుంటున్నారు. గుడివాడ వైసీపీ నేతలు నాని కుటుంబ సభ్యులతో టచ్ లో ఉం టూ పార్టీ శ్రేణులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నారు. కొడాలి నాని ఆపరేషన్ వేళ ఆయన అభిమానులు ప్రత్యేక పూజలు చేసారు. ఇప్పుడు నాని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. మరో నెల రోజుల పాటు ముంబాయి ఆస్పత్రిలోనే కొడాలి నాని ఉండనున్నారు. పూర్తిగా మెరుగైన తరువాత డిశ్చార్జ్ చేయాలని వైద్యులు నిర్ణయించారు.

# Rajya Sabha Confirms Imposition Of President's Rule In Manipur

The Rajya Sabha early Friday adopted a Statutory Resolution confirming the imposition of President's Rule in strife-torn Manipur with members across party lines supporting the decision. Even though opposition members slammed the Centre for its failure to restore law and order in the state and control violence, the government said it was making all efforts to bring normalcy in the state, asserting that its policy was not to impose President's Rule in states.Speaking at the end of the discussion on the resolution, Union Home Minister Amit Shah said a meeting between the two communities from Manipur is likely to take place in the national capital soon.Shah informed the House that two meetings between the communities had already taken place in Manipur while the House was in session. "...We are investing our efforts to bring peace back in Manipur. Thirteen meetings have happened. We brought up the subject late as meetings were going on. The next meeting is in the offing and the issue will see its resolution soon," the minister said. "The path to communication is open... We don't use this for political mileage," Shah added.He accused the Congress and other parties of trying to spread misinformation as there was "zero violence" in Manipur.The minister claimed that on February 11, the Manipur chief minister had resigned and as the news broke, the Congress brought a no-confidence against him even though it did not have the numbers. "I want to set the record straight. There was no no-confidence motion against the Manipur government. The Congress did not have the required numbers. They were not in a position to bring a no-confidence motion and the chief minister of Manipur had resigned," Shah said. He said after the resignation of former chief minister N Biren Singh, no other party, including the Congress which has five MLAs, staked claim and President's Rule was imposed.Though he admitted that 260 lives were lost in Manipur in the ethnic strife, he said the majority of people were killed in the first week of violence. He said talks were on with both, Meitei and Kuki, communities for a peaceful solution. Shah also attacked the opposition for "politicising" the violence and said similar incidents took place in the state during the Congress regime, when no prime minister visited the state Seven years ago, he said, a 225-day curfew was imposed in Manipur. Even in those days of the Congress regime, no prime minister visited Manipur, he claimed. Referring to his "Communist friends" objection to the prime minister not visiting the state, Shah said, "I don't understand what is the problem. Are they trying to safeguard Naxalism or violence in Manipur." Shah said they should be competent enough to differentiate between ethnic strife in Manipur and the problem of Naxalism. These problems are not the same, they are different, he asserted.The home minister accused the TMC of following "dual standards," claiming that 250 lives were lost in the post-poll violence in West Bengal alone and the state took no action in the Sandeshkhali and RG Kar Hospital incidents."We are not supporting any gender crime happening in Manipur. We will deal with that. You could not deal with what was happening in West Bengal," he said. Shah said the northeast has a history of ethnic struggle, but the BJP never "politicised" it. In 1993, he said, the Naga-Kuki strife broke out and continued till 1998, claiming 750 lives. But, the then PM did not visit the region, he claimed. Shah said such struggles take time to cool off and many a time five years have taken for normalcy to return.Earlier, initiating the discussion on a statutory resolution on the imposition of President's Rule in Manipur, Leader of Opposition Mallikarjun Kharge asked Prime Minister Narendra Modi to visit strife-torn Manipur at the earliest to restore order. Kharge said the Modi government failed to govern the northeastern state despite having a majority there."For nearly two years, Manipur has been burning and the government has totally failed in stopping the violence," he said. He alleged that the BJP's "double-engine" government promised stability, but instead, delivered "bloodshed, division, and economic collapse" to the state. "I would urge the prime minister to visit Manipur, meet the affected people resolve their issues and set right the law and order situation there," he said.The Congress leader also demanded a thorough inquiry into the violence in Manipur and also a white paper tabled in the Parliament on the matter.

# Piyush Goyal's Remark on Startups Sparks Buzz, Zepto CEO Claps Back With Data



Nobody wants to be reduced to a job title-especially not when you've built something from scratch, navigated chaos, and created real-world impact. So when Union Commerce Minister Piyush Goyal asked, "Should we aspire to be, or are we going to be happy being delivery boys and girls?"-India's startup ecosystem didn't take it lightly.The remark, made during his address at Startup Mahakumbh 2025 in New Delhi, was a comparison between Indian and Chinese startups. But its tone struck many as dismissive-especially those who've been building companies from the ground up.One of the strongest responses came from Zepto co-founder and CEO Aadit Palicha, who took to X (formerly Twitter) with a pointed, data-packed rebuttal.Palicha highlighted that in just 3.5 years, Zepto has created nearly 1.5 lakh jobs, contributes over ?1,000 crore in taxes annually, and has attracted more than $1 billion in FDI. "There are almost 1.5 lakh real people earning livelihoods on Zepto today - a company that didn't exist 3.5 years ago," he wrote.He didn't stop there. Palicha called Zepto a case study in Indian innovation, arguing that consumer internet startups are not just delivery apps - they are infrastructure builders. "If this isn't a miracle in Indian innovation, I don't know what is," he added.Palicha also touched on India's lack of foundational AI models and deep-tech breakthroughs, attributing it to the absence of large-scale internet companies. "Most of the tech revolutions-from cloud to AI-have been driven by consumer internet giants like Amazon, Google, and Tencent. These companies had the data, capital, and talent to drive innovation," he explai ned.According to him, dismissing Indian startups for focusing on logistics and delivery ignores the long-term value they are building. "We need to build great local champions first-only then can we hope to compete in deeper tech spaces," he said, urging both the government and investors to support, not undermine, homegrown efforts. Palicha was clear-eyed about where Zepto stands. "We're not yet a great internet company-but we're working hard to become one," he admitted. He's committed to spending the coming decades driving economic dynamism in India, noting that the country has the talent and capital-it just needs "execution.""What are India's startups of today? Food delivery apps that turn unemployed youth into cheap labour so the rich can get meals without leaving their homes. We're proud of what India has achieved, but are we the best yet? Not yet."

# Parliament's Nod To Waqf Bill 'Watershed Moment': PM Modi



Prime Minister Narendra Modi on Friday hailed the passage of the Waqf (Amendment) Bill in Parliament as a "watershed moment" in the country's collective quest for socio-economic justice, transparency and inclusive growth. He said this will particularly help those who have long remained on the margins, thus being denied both voice and opportunity.In posts on X, he said the Waqf system for decades was synonymous with lack of transparency and accountability, especially harming the interests of Muslim women, poor Muslims and Pasmanda Muslims.He said, "The passage of the Waqf (Amendment) Bill and the Mussalman Wakf (Repeal) Bill by both Houses of Parliament marks a watershed moment in our collective quest for socio-economic justice, transparency and inclusive growth."He added that the legislations passed by Parliament will boost transparency and also safeguard people's rights. PM Modi said India will now enter an era where the framework will be more modern and sensitive to social justice.He said, "On a larger note, we remain committed to prioritising the dignity of every citizen. This is also how we build a stronger, more inclusive and more compassionate India."The prime minister thanked all the members of Parliament who participated in the parliamentary and committee discussions, voiced their perspectives and contributed to the strengthening of these legislations. He offered special thanks to the countless people who sent their valuable inputs to the Parliamentary committee. He said, "Yet again, the importance of extensive debate and dialogue has been reaffirmed."The Rajya Sabha passed the Bill last night, a day after the Lok Sabha had given the contentious draft law, opposed strongly by a united opposition, its approval.

# PM Modi Meets Bangladesh's Chief Adviser Yunus In Bangkok




Prime Minister Narendra Modi met Bangladesh's Chief Adviser Muhammad Yunus in Bangkok on Friday, their first meeting since the ouster of prime minister Sheikh Hasina in August last year.The two leaders met on the sidelines of the Summit meeting of the leaders of the Bay of Bengal Initiative for Multi-Sectoral and Technical Cooperation (BIMSTEC) grouping.PM Modi Meets Bangladesh s Chief Adviser Yunus In BangkokExternal Affairs Minister S Jaishankar and National Security Advisor Ajit Doval were also present during the meeting.Bangladesh is the incoming chair of the BIMSTEC grouping.Since the interim government headed by Yunus stepped in following the ouster of Hasina in August 2024, the ties between India and Bangladesh have seen a slump amid Delhi's concerns over the violence targeting Hindus and a rise of hardline Islamist forces there.During his visit to China last week, Yunus urged Beijing to extend its economic influence to Bangladesh, controversially mentioning that India's northeastern states being landlocked could prove to be an opportunity.Yunus said the seven northeastern states of India are a landlocked region and have no way to reach out to the ocean.Calling Bangladesh the "only guardian of the ocean" in the region, he said this could be a huge opportunity and could be an extension of the Chinese economy.The remarks didn't go down well in India and Bangladesh officials have issued clarification on Yunus' statement.

# Trump 2.0: 26% Tariff, AI To Deport Students, Alarms Ringing?

The new president of United States, Donald Trump is creating a very adverse atmosphere for the Indian residence in the country. After having imposed restrictions and 26% tariff on international trade in India. The Trump administration is now reportedly using artificial intelligence to deport international students.Notably, U.S. President Donald Trump recently announced a 26% tariff on Indian imports as part of his broader trade policies, which also include a 10% tariff on all imports starting April 5. He claims this move is necessary to counter what he calls unfair trade practices by India, including high tariffs on American goods and alleged currency manipulation. The decision has already caused economic ripples, with the Indian rupee weakening in global markets.At the same time, Trump's administration is reportedly planning to use artificial intelligence (AI) to help deport illegal immigrants, including many from India. AI-driven systems, such as surveillance cameras and facial recognition, are expected to speed up deportation processes, potentially bypassing traditional legal checks. This has raised concerns among experts about privacy, accuracy, and the possibility of wrongful deportations. India's government has yet to officially respond, but economists warn that these tariffs could impact



trade relations between the two countries. Meanwhile, civil rights groups in the U.S. are pushing back against AI-driven deportation, arguing that it could lead to human rights violations. As tensions rise, both economic and immigration policies under Trump's leadership are drawing global attention.

# H-1B Visa: Changes in Demand and Selection




The H-1B visa, vital for U.S. companies in sourcing skilled professionals from abroad, particularly benefits sectors like technology, healthcare, and education. Its demand has led to the implementation of a lottery system by the U.S. Citizenship and Immigration Services (USCIS) to manage the selection of candidates fairly. Notably, there has been a decline in the number of H-1B registrations, with figures falling from 758,994 in FY 2024 to 442,000 for FY 2026, marking a significant drop in interest or availability for this route.In a bid to streamline the H-1B visa lottery process and make it more equitable, USCIS introduced a beneficiary-centric system, ensuring that each candidate is entered into the lottery only once. This move has notably increased the chances of selection to 40%, up from the previous 30%. Additionally, to manage operational costs and dissuade frivolous applications, there's been a considerable hike in the registration fee for H-1B visas, from a mere $10 to $215.Starting from April 1, 2025, employers whose candidates have been picked in the lottery have a 90-day time frame to submit their petitions. This structured timeline underscores the importance of preparedness among companies seeking to hire foreign talent. The fluctuation in the denial rates of H-1B petitions over the years reflects the changing landscape of immigration policies, with a noted increase in rejections in 2018 due to stricter regulations. However, by 2024, a decline in denial rates was observed, especially among large corporations equipped with robust legal teams.The dominance of the technology and science fields in the H-1B approval rates underscores the critical role this visa plays in filling specialized positions within these industries. Following closely are the education and healthcare sectors, further highlighting the H-1B program's contribution to addressing talent shortages across critical areas of the U.S. economy.To sum up, the H-1B visa program continues to be a cornerstone for U.S. employers in attracting top-tier talent from around the globe, despite recent adjustments in registration numbers, fees, and selection processes. Its enduring significance across tech, healthcare, and education sectors showcases its role in bolstering the U.S. workforce with skilled professionals.

# An elaborate 8 hours surgery for Kodali Nani: What Next?

YSR Congress firebrand leader and former civil supplies minister of Andhra Pradesh, Kodali Sri Venkateswara Rao, who is widely popular as Kodali Nani is currently in Mumbai undergoing medical supervision. After he suffered a heart attack last week, he was rushed to the AIG Hospital in Hyderabad. It was further diagnosed that he needs bypass surgery, and that is why he was shifted to Mumbai.As per the latest reports, Kodali Nani is going to be undergoing an open heart bypass surgery under the supervision of one of India's finest Heart surgeons - Ramakant Panda.This is going to be an elaborate surgery process as Nani is reportedly diagnosed with



three block edges in three valves. Essentially, speaking three out of his four heart valves are blocked. He needs an extreme case of intense surgery and this is going to be an elaborate project.The surgery will reportedly be happening today, and it will go on for eight hours unless there are any other complications that are to be dealt with in adequate manner.Fans and followers are praying for the well-being of Kodali Nani, who happens to be one of the most followed politicians in Andhra Pradesh politics. He has a strong connection with the people of Gudivada as well.Meanwhile, it is being reported that YSR Congress, president and former chief minister of Andhra Pradesh. Jagan is also actively enquiring about the health and well-being of Nani.

# Kanche Gachibowli Issue: Supreme Court Fires on CS



The Telangana government took up a controversial project in the form of the forest of the Kanche Gachibowli area in Hyderabad. This deforestation drive is to clear out the forest area in the Hyderabad, the central university premises and facilitate urbanisation projects here.However, the deforestation drive was met with intense criticism and backlash from the common public, and the matter has now reached the Supreme Court of India for further investig ation.The Supreme Court called the case for investigation today and passed a series of interesting orders.“We direct the respondent, Chief Secretary of the state of Telangana, to answer to the following queries:

1. What was the compelling urgency to undertake the developmental activities, including the removal of trees from the alleged forest area?
2. As to whether for such development activities the state has opted the environmental impact assessment certificate.
3. As to whether for felling of tress requisite permission from the appropriate authorities or under any other local statutes has been opted or not?” The statement from the Supreme Court on this matter, read a short while back.

The Supreme Court further added that a dedicated officer will be put on the duty and he will have to report the degree of the deforestation and damage done by April 16. This was one of the key judgements made by the Supreme Court today.

# Prakash Raj Fires on Deputy CM Pawan Kalyan: Why and When?

It is already known that actor and politician Prakash Raj has his own way when it comes to expressing his political opinions, and he has the tenacity to make his expressions heard without any filter. He did the same thing against the deputy chief minister of Andhra Pradesh, Pawan Kalyan, and here is looking into the story.Prakash Raj openly commented that it makes him uncomfortable to even think that Pawan Kalyan is the deputy chief minister of Andhra Pradesh.Prakash Raju commented that Pawan Kalyan does not have any sort of understanding of the social situations and all he does is where make up and carry Sanatan Dharma, look for his poltical mileage.While interacting with a national media channel, yesterday, Prakash Raja stated that Kalyan has other important responsibilities like unemployment, bad roads, and other



social issues to contend with.“While all of Andhra Pradesh is struggling with so many problems at a social and fundamental level, what is the need for this Pawan Kalyan to speak about irrelevant topics? This comes from his primary lack of understanding on social public policy making. It is a waste of time to even speak on this matter” Prakash Raj said.The veteran actor and politician who himself had contested from Bengaluru Parliament constituency in last years, election stated that Kalyan is wasting his own time with such incompetent actions.










# సవ్యసాచి.. తొలి మ్యాచ్‌లోనే చరిత్ర సృష్టించేశాడు!




ఐపీఎల్ 2025లో భాగంగా గురువారం కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ వరుసగా మూడో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను 80 పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో శ్రీలంక ఆటగాడు కమిందు మెండిస్‌కు తొలిసారి ఐపీఎల్ లో ఆడే అవకాశం లభించింది. ఈ ఆటగాడు తన తొలి మ్యాచ్‌లోనే చరిత్ర సృష్టించాడు. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు ఇలాంటి ఘనత ఎవరూ సాధించలేదు.రెండు చేతులతో బౌలింగ్ చేసిన బౌలర్.. ఇదే మొదటిసారి

ఈ మ్యాచ్ లో శ్రీలంక స్పిన్ బౌలర్ కమిందు మెండిస్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్ నుంచి ఐపీఎల్ అరంగేట్ర చేసే అవకాశం లభించింది. ఈ ఆటగాడిని ఐపీఎల్ 2025 మెగావేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.75 లక్షలకు కొనుగోలు చేసింది. తొలి మ్యాచ్‌లోనే కమిందు మెండిస్ ఇప్పటివరకు ఐపీఎల్ లో చూడని అద్భుతాన్ని చేశాడు. ఈ మ్యాచ్ లో కమిందు మెండిస్ రెండు చేతులతో బౌలింగ్ చేస్తూ కనిపించాడు.కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో వెంకటేష్ అయ్యర్, అంగ్క్రిష్ రఘువంశీలు ఇద్దరు క్రీజులో ఉన్నారు. కమిందు మెండిస్ ఈ ఇద్దరు బ్యాటర్లకు వేర్వేరు చేతులతో బౌలింగ్ వేశాడు. వెంకటేష్ అయ్యర్ ఎడమ చేతి వాటం బ్యాటర్ కాబట్టి మెండిస్ తన కుడి చేతితో అతనికి బౌలింగ్ చేశాడు. మరోవైపు రఘువంశీ కుడిచేతి వాటం బ్యాటర్ కాబట్టి మెండిస్ తన ఎడమ చేతితో అతనికి బౌలింగ్ చేశాడు. మెండిస్ రెండు చేతులతో బౌలింగ్ చేయడం చూసి అందరూ ఆశ్చర్యపోయారు.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ హ్యాట్రిక్ ఓటమి**

ఈ మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. కేకేఆర్ తరపున వెంకటేష్ అయ్యర్ 29 బంతుల్లో 60 పరుగులు చేశాడు. ఇది కాకుండా అంగ్క్రిష్ రఘువంశీ 50 పరుగులు చేశాడు. 200 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు మొత్తం 16.4 ఓవర్లలో కేవలం 120 పరుగులకు ఆలౌటైంది. కేకేఆర్ తరపున బౌలింగ్ చేసిన వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి తలో 3 వికెట్లు పడగొట్టారు.

# సన్‌రైజర్స్ ఓటమికి ఈ ఆటగాళ్ల వైఫల్యమే కారణం!

తొలి మ్యాచ్?లో అద్వితీయ విజయం సాధించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పుడు హ్యాట్రిక్ ఓటములను పూర్తి చేసుకుంది. ఐపీఎల్ 2025లో జరిగిన 15వ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ 80 పరుగుల తేడాతో ఓడించింది. రెండు జట్ల మధ్య ఈ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగింది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ టాస్ గెలిచిన తర్వాత ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. కానీ ఈ మ్యాచ్‌లో సన్ రైజర్స్ జట్టు అంతగా ఏమీ రాణించలేదు. మ్యాచ్ ఆరంభంలో కేకేఆర్ ఓపెనర్లను వెంటవెంటనే ఔట్ చేసినా తర్వాత అంతగా ప్రభావం చూపించలేదు. అసలు సన్‌రైజర్స్ ఓటమికి కారణం ఎవరో తెలుసుకుందాం.టాస్ గెలిచిన తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్న ఆశలు నెరవేరలేదు. సన్‌రైజర్స్ బౌలింగ్‌లో మంచి ఆరంభం చేసి ఉండవచ్చు. కానీ చివరి ఓవర్లలో బౌలర్లు అంతగా రాణించలేదు. కెప్టెన్ కమిన్స్ స్వయంగా బౌలింగ్ లో దారుణంగా విఫలమయ్యాడు. కెప్టెన్ కమిన్స్ తన నిర్ణీత 4 ఓవర్ల స్పెల్‌లో 44 పరుగులకు ఒక వికెట్ తీసుకున్నాడు. కానీ జట్టు ఓటమికి కూడా ప్యాట్ కమిన్స్ కారణమయ్యాడు.హర్షల్ పటేల్ మంచి బౌలింగ్ చేయగలడు. బ్యాటర్లు కూడా అతను స్లోగా వేసిన బంతిని చూసి మోసపోతారు. కానీ ఈ మ్యాచ్ లో హర్షల్ పటేల్ అసమర్థుడిగా నిలిచాడు. సన్‌రైజర్స్ తరపున హర్షల్ పటేల్ ఒక వికెట్ తీసుకున్నాడు. కానీ 4 ఓవర్లలో 43 పరుగులు కూడా ఇచ్చాడు.సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు అతిపెద్ద బలం ఓపెనింగ్ బ్యాటింగ్. ప్రపంచంలోని గొప్ప బౌలర్లు కూడా ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మల విధ్వంసకర బ్యాటింగ్ కు భయపడతారు. కానీ లీగ్ లోని మొదటి మ్యాచ్ తప్ప ఈ ఇద్దరు ఆటగాళ్లు అప్పటి నుంచి వరుసగా మూడు మ్యాచ్‌లలో పరాజయం పాలయ్యారు. ఈ ఇద్దరూ బ్యాటింగ్‌లో బాగా రాణించకపోవడం సన్‌రైజర్స్? ఓటమికి కారణంగా మారింది.సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున అరంగేట్రం మ్యాచ్‌లోనే సెంచరీ చేసి సంచలనం సృష్టించిన ఇషాన్ కిషన్ దారుణంగా విఫలమయ్యాడు. ఇషాన్ కిషన్ రాజస్థాన్ రాయల్స్‌పై సెంచరీ చేశాడు. కానీ అప్పటి నుంచి ఇషాన్ కిషన్ బ్యాట్ నుంచి పరుగులు ఏమీ రాలేదు. సన్‌రైజర్స్ ఓటమిలో ఇషాన్ కిషన్ అతిపెద్ద విలన్లలో ఒకరిగా మారాడు.తన ఆల్ రౌండ్ ఆటతో టీమిండియాలో చోటు సంపాదించుకున్న నితీష్ కుమార్ రెడ్డి 18వ సీజన్‌లో సన్ రైజర్స్ తరపున విఫలమయ్యాడు. నితీష్ తన జట్టు తరపున వరుసగా నాలుగు మ్యాచ్ ల్లో పరుగులు సాధించలేకపోయాడు. మిడిల్ ఆర్డర్ లో పరుగులు సాధించడం అతని బాధ్యత. కానీ నితీష్ అలా చేయలేకపోతున్నాడు. దాని కారణంగా సన్‌రైజర్స్‌కు నిరాశలే ఎదురవుతున్నాయి.

# తమన్నా రెడీగా ఉన్నా.. మేకర్స్ రెడీగా ఉన్నారా!



మిల్క్ బ్యూటీ తమన్నా సినిమా ఇండస్ట్రీలో దాదాపు రెండు దశాబ్దాలు పూర్తి చేసుకుంది. సాధారణంగా హీరోయిన్స్ రెండు దశాబ్దాల సినీ కెరీర్‌ను కొనసాగించడం అనేది అరుదుగా చూస్తూ ఉంటాం. ఇన్నాళ్లు అయినా తమన్నా ఇప్పటికీ బిజీగానే ఉంది. సౌత్ ఇండియన్ సినిమాలతో పాటు బాలీవుడ్ సినిమాల్లో నటిస్తూ, వేరు వేరు భాషల్లో వెబ్ సిరీస్‌లు చేస్తూ మిల్క్ బ్యూటీ తమన్నా ఎప్పుడూ ఏదో ఒక ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తూనే ఉంది. ఆ మధ్య తమన్నా కాస్త స్లో అయింది, కాస్త డల్ అయింది, ఆమె పని అయిపోయినట్లే అనే కామెంట్స్ వచ్చాయి. కానీ తమన్నా అనూహ్యంగా ఓదెల 2 సినిమాతో మరోసారి హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.ఓదెల రైల్వే స్టేషన్ సినిమాకు సీక్వెల్‌గా రూపొందిన ఓదెల 2 సినిమాలో తమన్నా హీరోయిన్‌గా నటించింది. మొదటి సారి తమన్నాను అఘోరి పాత్రలో ఈ సినిమాలో చూడబోతున్నాం. భారీ అంచనాలు ఉన్న ఈ సినిమాను ఈ నెలలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఈమధ్య కాలంలో సినిమాల్లో హీరోయిన్‌గా కంటే ఎక్కువగా ఐటెం సాంగ్స్ చేయడం ద్వారా తమన్నాను సినిమాల్లో చూశాం. కానీ ముందు ముందు రెగ్యులర్‌గా సినిమాల్లో హీరోయిన్‌గా తమన్నాను చూడబోతున్నామట. ఈ విషయాన్ని స్వయంగా ఓదెల 2 సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తమన్నా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ చెప్పుకొచ్చింది.తెలుగులో ఎక్కువ సినిమాలు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొచ్చింది. తమన్నా ఇటీవల ప్రియుడు విజయ్ వర్మ నుంచి దూరం అయింది. ప్రియుడికి బ్రేకప్ చెప్పిన తమన్నా సినిమాలతో బిజీ కావాలని ఆశ పడుతుంది. ముఖ్యంగా తెలుగులో ఉన్న క్రేజ్‌ను క్యాష్ చేసుకోవడం కోసం ఈమె ప్రయత్నాలు చేస్తుంది. తమన్నా ఈ స్థాయి స్టార్‌డం దక్కించుకోవడంకు కచ్చితంగా తెలుగు సినిమాలు కారణం అనడంలో సందేహం లేదు. అయితే ప్రస్తుతం తెలుగు ఫిల్మ్ మేకర్స్ తమన్నాతో అప్పటి మాదిరిగా సినిమాలు చేయడంకు, స్టార్ హీరోలు గతంలో మాదిరిగా ఆమెతో కలిసి సినిమాల్లో నటించేందుకు ఆసక్తిగా ఉన్నారా అనేది అనుమానమే.తమన్నా తెలుగులో వరుసగా సినిమాలు చేసేందుకు రెడీగా ఉన్నా ఫిల్మ్ మేకర్స్ నుంచి ఆమెకు గ్రీన్ సిగ్నల్ రావడం కష్టమే అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. లేడీ ఓరియంటెడ్ సినిమాలు తప్ప స్టార్ హీరోలకు జోడీగా తమన్నాకు అవకాశాలు దక్కడం సాధ్యం కాకపోవచ్చు. ఒక వేళ సీనియర్ హీరోలకు ఈమె జోడీగా నటించే అవకాశాలు దక్కించుకుంటుందేమో చూడాలి. చిరంజీవి, వెంకటేష్ వంటి స్టార్ హీరోలతో ఇప్పటికే ఈమె నటించిన కారణంగా ముందు ముందు యంగ్ స్టార్ హీరోలతో నటించే అవకాశాలు దక్కడం అనేది దాదాపు అసాధ్యం అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అయితే తమన్నాకు ప్రేక్షకుల్లో ఇప్పటికి స్టార్ హీరోయిన్ ఇమేజ్ ఉంది అనడంలో సందేహం లేదు.

# ఎల్లో బికినీలో అందాల లక్ష్మి



రెండు దశాబ్దాల క్రితం సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన లక్ష్మి రాయ్ సక్సెస్‌ల కోసం పేరును రాయ్ లక్ష్మిగా మార్చుకుంది. ఈమె ఆఫర్లు తగ్గాయి, కెరీర్ ఖతం అనుకున్న ప్రతిసారి లక్కీగా ఆఫర్లు దక్కించుకుంటూ వచ్చింది. అనూహ్యంగా ఈమె రెండు దశాబ్దాలుగా ఎప్పుడూ బ్రేక్ లేకుండా సినిమాలు చేస్తూనే వచ్చింది. హీరోయిన్‌గానే కాకుండా ఐటెం సాంగ్స్‌తోనూ ఈమెకు మంచి గుర్తింపు లభించింది. కేవలం సౌత్ ఇండియన్ సినిమాల్లో మాత్రమే ఈమె నటించకుండా ఇతర భాషల్లోనూ ఈమె నటించడం ద్వారా పాన్ ఇండియా హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకుంది. ఈమె హిందీలో చేసిన జూలీ 2 తో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది.2005లో కర్క కసదరా అనే తమిళ్ మూవీతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. అదే ఏడాదిలో తెలుగులోనూ కాంచన మాల కేబుల్ టీవీ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతోనే తెలుగులో మంచి గుర్తింపు దక్కించుకుంది. అంతే కాకుండా తెలుగులో వరుసగా ఆఫర్లు సొంతం చేసుకుంది. తెలుగు, తమిళ్, కన్నడం, మలయాళం సినిమాల్లో వరుసగా నటించిన రాయ్ లక్ష్మికి బాలీవుడ్ నుంచి పదేళ్ల తర్వాత అకీరా సినిమాతో పిలుపు వచ్చింది. 2016లో అకీరా సినిమాలో నటించిన రాయ్ లక్ష్మికి ఆ తర్వాత మరిన్ని ఆఫర్లు వచ్చాయి. ముఖ్యంగా అకీరా తర్వాత వచ్చిన జూలీ సినిమాతో హిందీ ప్రేక్షకుల దృష్టిని రాయ్ లక్ష్మి ఆకర్షించింది.సినిమాల్లో పెద్దగా హిట్ పర్సంటేజ్ లేకపోయినా ఇన్నాళ్లు క్రమం తప్పకుండా ఆఫర్లు దక్కించుకోవడంకు కారణం ఈమె అందం అంటూ కొందరు కామెంట్ చేస్తూ ఉంటారు. సోషల్ మీడియా ద్వారా ఈమె రెగ్యులర్‌గా షేర్ చేసే ఫోటోలు, సినిమాల్లో ఈమె చేసే స్కిన్ షో కారణంగా రెగ్యులర్‌గా ఆఫర్లు వస్తూ ఉంటాయనే టాక్ ఉంది. తాజాగా మరోసారి సోషల్ మీడియాలో ఈమె తన అందంతో ఆకట్టుకుంది. ఇప్పటికే చాలా సార్లు బికినీ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. ఇప్పుడు మరోసారి ఈమె తన అందమైన బికినీ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది.ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈమె సొంతం అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈసారి ఎల్లో బికినీలో కనిపించి చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఇలాంటి అందమైన ఫోటోలను షేర్ చేయడం వల్లే ఆఫర్లు సొంతం చేసుకుంటుంది అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఒక హిందీ సినిమాతో పాటు, వెబ్ సిరీస్‌లోనూ ఈమె నటిస్తుంది. వాటికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి. సినిమాల్లో ముందు ముందు ఈమె మరిన్ని పాత్రల్లో నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు. త్వరలోనే ఈమెకు సౌత్ నుంచి కూడా ఆఫర్లు దక్కే అవకాశాలు ఉన్నాయని ఈ ఫోటోలకు కొందరు కామెంట్ చేస్తున్నారు. ఇంతటి అందంకు మరో పదేళ్ల వరకు వరుసగా ఆఫర్లు దక్కుతాయని వారు అంటున్నారు.

# చీరలో అనసూయ గ్లామర్ మాయ.. స్టన్నింగ్ లుక్!

టీవీ యాంకర్‌గా కెరీర్ మొదలు పెట్టిన అనసూయ.. ఇప్పుడు టాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందిన నటి. క్షణం, రంగస్థలం, 'పుష్ప' వంటి సినిమాల్లో విలక్షణమైన పాత్రలతో నటిగా మెప్పించింది. అలాగే జబర్దస్త్ షోతో స్టార్ యాంకర్‌గా దూసుకెళ్లిన ఆమె.. ఇప్పుడు కిరాక్ బాయ్స్ అండ్ ఖిలాడీ గర్ల్స్ సీజన్ 2తో మళ్లీ ప్రేక్షకులను అలరిస్తోంది. తాజాగా అనసూయ తన ఇన్‌స్టాగ్రామ్‌లో చీర కట్టులో కొన్ని ఫొటోలు షేర్ చేసింది.వయిలెట్ కలర్ చీరను ట్రెండీ స్లీవ్‌లెస్ బ్లౌజ్‌తో కంబినేషన్ చేస్తూ, తనదైన శైలిలో కనిపించింది. ఎల్లప్పుడూ చీర యుగంలో.. అంటూ క్యాప్షన్ పెట్టిన ఈ పోస్ట్ ప్రస్తుతం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. సింపుల్ మేకప్, ముత్యాల చెవి కమ్మలు, క్యూట్ నవ్వుతో అనసూయ అందంగా మెరిసిపోయింది. ఇప్పుడు ట్రెడిషనల్ లుక్‌లోనూ గ్లామర్ చూపించడంలో అనసూయ ప్రత్యేకత కనబరుస్తోంది.ఇంతకు ముందు ఆమె వేసిన మోడ్రన్ అవుట్‌ఫిట్లు వైరల్ అయ్యాయి. అలాగే ఈ చీర లుక్ కూడా సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. ఎన్ని డ్రెస్‌లైనా... చీరలోనే మీరు మరింత అందంగా కనిపిస్తారు.. అంటూ ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు. ఈ లుక్‌తో పాటు ఆమె ప్రొఫెషనల్‌గా కూడా బిజీగా ఉంది. వెబ్ సిరీస్‌లతో పాటు, సినిమాలో గెస్ట్ రోల్స్ చేస్తూ అభిమానుల మద్దతు కూడగడుతోంది.రజాకర్ సినిమాలో కూడా ఆమె పాత్ర ప్రత్యేకంగా నిలిచింది. టీవీలో కూడా యాంకరింగ్ కొనసాగిస్తూ, సోషల్ మీడియాలో గ్లామర్‌తోనూ ప్రెజన్స్ మెయింటెయిన్ చేస్తోంది. అనసూయ ఫొటోలు చూస్తే.. 'సారీ గాళ్' మూడ్‌లో ఆమె మాయ చేస్తోంది అని చెప్పాలి. సింపుల్ కానీ స్టైలిష్ లుక్, కాంపోజర్‌తో పాటు నాజూకు ఫోజులు.. అన్నీ కలిపి ఈ ఫోటోషూట్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లాయి. ఇకపోతే ఈ ఫోటోలకు ఇప్పటికే వేల సంఖ్యలో లైక్స్ వచ్చాయి. మరి భవిష్యత్తులో అమ్మడు చేసే పాత్రలు ఏ రేంజ్ లో క్లిక్ అవుతాయో చూడాలి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM